PRIVATE INFORMATION BUREAU ANDHRA PRADESH HYDERABAD

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 220 * హైద్రాబాదు 22—8—1963 గురువారం 4 పేజీలు 7 నయాపైసలు

చైనా- పాకిస్తాన్ సరిహద్దు ఎల్లల నిర్ణయం

కరాచి, ఆగస్టు 21

చైనా సింకియాంగ్ రాష్ట్రం పాక్ ఆక్రమిత కాశ్మీర్ మధ్య సరిహద్దు ఎల్లల నిర్ణయానికి పాకిస్తాన్ చైనా జాయింట్ కమిషన్ ఈ వారంలో ఇచ్చట సమావేశమవుతుంది.

పెకింగ్‌లోని పాకిస్తాన్ రాయబారి మేజర్ జనరల్ ఎస్. ఎ.ఎమ్ రజా తమ దేశప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు. కరాచిలోని చైనా రాయబారి టింగ్‌కొయు చైనా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తాడు. పర్వతాలతో కూడుకున్న 800 మైళ్ళ సరిహద్దు నిర్ణయానికి తగ్గు పద్ధతినేకాక సర్వేకార్యక్రమాన్ని గూడా కమిషన్ చేపట్టుతుంది.

దక్షిణవియత్‌నామ్ ప్రభుత్వ కిరాతకచర్యలు

సైగాన్, ఆగస్టు 21

దక్షిణ వియత్ నామ్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ముట్టడి పరిస్థితిని ప్రకటించింది. దక్షిణవియత్ నామ్ పోలీసులు సైగాన్‌లోని ప్రధాన బౌద్ధ ఆరామం "పగోడా"ను ఆక్రమించుకొనుటకై కాల్పులు జరపడం వల్ల పలువురు మరణించారు. చాలా మంది గాయపడినారు.

దక్షిణ వియత్‌నామ్ ప్రస్తుతం సైనిక పాలనలో ఉన్నదని ప్రస్తుత పరిస్థితి చాలా అస్థిమితంగా ఉన్నదని తెలుస్తున్నది.

ఈ నెల 19వ తేదీన నిజాం కళాశాలలో కార్మిక విద్యా కేంద్ర బోర్డు నిర్వహించిన కార్మిక ఉపాధ్యాయుల శిబిర స్నాతకోత్సవ సందర్భంగా సర్టిఫికేట్లను రాష్ట్ర గవర్నరు జనరల్ ఎస్. ఎమ్. శ్రీ నగేశ్ పంచుతున్న దృశ్యం

ఇజ్రాయిల్ పై సిరియా దురాక్రమణ

పరిస్థితి పరిశీలనకు భద్రతా మండలి తక్షణమే సమావేశం కావాలని ఇజ్రాయిల్ విజ్ఞప్తి

యెరూసలెం, ఆగస్టు 21

ఇజ్రాయిల్‌పై సిరియా సల్పిన దురాక్రమణను పరిశీలించడానికిగాను తక్షణమే భద్రతా మండలి సమావేశం కావాలని ఇజ్రాయిల్ ఐక్యరాజ్యసమితి కోరింది.

పత్రికలకు జారీచేసిన ఒకప్రకటనలో [illegible] ప్రకటించింది. గత రాత్రి [illegible] పై సిరియాలోని ఇద్దరు ఇజ్రాయిలీ సైనికులు చంపబడటములో [illegible] ఇజ్రాయిల్ పరిసరాలపై సిరియా [illegible] చర్యలు ప్రతీకారస్థాయికి [illegible] అయినవి.

పరిసరాలపై సిరియా గత కొద్ది [illegible]గా కాల్పులు సాగిస్తున్నదని [illegible] ఇజ్రాయిల్ గ్రామస్థులపై [illegible] 28 సార్లు తుపాకి కాల్పులు జరిపి ఉంటారనీ ఆ ప్రకటన తెలుపుతున్నది.

సరిహద్దు పొడవునా ప్రశాంతంగా, శాంతియుతముగా కొనసాగుతున్న ఇజ్రాయిల్ కార్యకలాపాలకు వ్యతిరేకంగా దురాక్రమణ చర్యలు సల్పడంతో సిరియా ఉద్దేశ్యాన్ని సూచిస్తున్నదని ఆ ప్రకటన పేర్కొంటున్నది.

సిరియా దురాక్రమణ కేస్తుండగా ఇజ్రాయిల్ మిన్నకుండి ఐక్యరాజ్య సమితికి తెలియజేస్తూ ఉండినదనీ, కాని సిరియా సమితి విజ్ఞప్తులను ఖాతరు చేయకపోవడమే కాకుండా, దురాక్రమణ చర్యలను ఉద్ధృతం చేసిందనీ, ఇట్టి ప్రమాదకర పరిస్థితి తలకొన్న కారణముగా, భద్రతా మండలి తక్షణమే సమావేశం కావాలని ఇజ్రాయిల్ విజ్ఞప్తిచేసింది". అని ప్రకటన పేర్కొంటున్నది.

విమానాశ్రయాలలో రాడార్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

శాంతాక్రజ్ (బొంబాయి,) డండం (కలకత్తా) విమానాశ్రయాలలో రాడార్లనూ, తత్సంబంధ సాధన సామగ్రిలనూ అమర్చేందుకు స్థల నిర్ణయం జరిగిందనీ, భవన నమూనాలు నికరపరచబడ్డాయనీ, అంచనాలు తయారవుతున్నాయనీ కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ల శాఖ ఉపమంత్రి శ్రీ అహమద్ మొహియుద్దీన్ యూనాళ లోక్‌సభలో శ్రీ పి.ఎన్. బారువా, శ్రీ పి. ఆర్. చక్రవర్తి అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెప్పారు.

తృతీయ ప్రణాళికా కాలంలో బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, నాగపూర్ విమానాశ్రయాలలో అధిక శక్తిమంతమైన రాడార్లను నెలకొల్పి తలపెట్టబడిందని కూడా ఆయన అన్నారు.

ఇజ్రాయిల్ సోమాలీకి సాంకేతిక ఆర్థిక సహాయం

ప్రధాని షేర్‌మార్క్‌కు పాకిస్తాన్ హామీ

కరాచీ, ఆగస్టు 21

ముస్లిం రాజ్యాల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొన వలసిన ఆవశ్యకతను ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్, సోమాలీ ప్రధాని మంత్రి డా॥ షేర్‌మార్కులు ఆమోదించారు.

షేర్‌మార్కు పాకిస్తాన్‌ను ఏడు రోజుల పాటు సందర్శించిన అనంతరం సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

వ్యాపార, వాణిజ్య రంగాలలో పాకిస్తాన్-సోమాలీల మధ్య గల పరస్పర సహకారం అభివృద్ధి చెందుతున్నందుకు ఉభయ నాయకులు సంతృప్తి వెలిబుచ్చారని ఆ ప్రకటనలో ఉంది.

సోమాలీ ప్రధాన మంత్రి పర్యటన విజయవంతం అయినందుకు అందుకు జ్ఞాపకంగా ఆగస్టు 19 నాడు కరాచీలో సోమాలీ - పాకిస్తాన్ ప్రతినిధులు ఒక వ్యాపార ఒప్పందంపై సంతకాలు చేశారు.

"పాకిస్తాన్‌లో సాధించిన కార్యక్రమాలు కలిగించడంతో సహా సాంకేతిక ఆర్థిక రంగాలలో వీలైనంత సహాయం చేయగలమనీ. విద్యా రంగంలో ఇతోధిక సహకారం పెంపొందించుకోవడములో సోమాలీ ప్రధాన మంత్రికి హామీ ఇవ్వబడింది" అని ప్రకటన పేర్కొంటున్నది.

ఈ ఉభయ నాయకులు ప్రపంచ పరిస్థితిపై ముఖ్యముగా పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలు స్నేహపూర్వకంగా చర్చించారని ప్రకటన తెలుపుతున్నది.

నౌగాంగ్‌కు జలప్రళయం

గౌహతి, ఆగస్టు 21

నౌగాంగ్ పట్టణం సగభాగమంతా కాలాంగ్‌వది ప్రచండ ప్రవాహంలో మునిగి పోయినదని అధికార వార్తలు అందుతున్నాయి. దాదాపు 2,500 కుటుంబాలు నిరాశ్రయమైనవి. కొన్ని ఇళ్లు కూలిపోయినవి.

పంచాయతీ అధ్యక్షుల తొలగింపు

హైద్రాబాద్, ఆగస్టు 21

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు తాలూకాలోని ముప్పవరం పంచాయతీ అధ్యక్షపదవి నుంచి శ్రీ ఆగడ కృష్ణమూర్తిని తొలగిస్తూ కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు ఉత్తర్వు చేశారు. 1963 ఆగస్టు 30 వ తేదీనుంచి ఉత్తర్వు అమల్లోకి వస్తుంది.

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి తాలూకా మెరకముడిదం పంచాయతీలోని చినబంతుపల్లి పంచాయతీ అధ్యక్ష పదవినుంచి శ్రీ పిసాలఅప్పల నాయుడును తొలగిస్తూ శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు ఉత్తర్వు చేశారు. ఈ ఉత్తర్వు 1963 ఆగస్టు 16వ తేదీనుంచి అమల్లోకి వచ్చింది.

బొంబాయిలో మున్సిపల్ సమ్మె ఉపసంహరణ

నగర జీవితం తిరిగి యథాస్థితికి వచ్చిన వైనం

బొంబాయి, ఆగస్టు 21

పరిస్థితుల నుండి నిర్వహిస్తున్న మున్సిపల్ పనివారల సమ్మెను బొంబాయి మున్సిపల్ మజ్దూర్ యూనియన్ కార్యవర్గం నేటి ఉదయం ఉపసంహరించింది.

ముప్పైవేల మంది మున్సిపల్ పనివారలు పాల్గొంటున్న ఈ సమ్మె ఉపసంహరణతో బొంబాయి నగర పరిస్థితి తిరిగి యథారీతికి వచ్చింది.

నేటి ఉదయం 10 గంటలకు సమ్మె ఉపసంహరణ పిలుపు ఇవ్వగానే ట్రేడ్ యూనియన్ నాయకులు వర్కర్లు విధులందు తిరిగి తోటి మున్సిపల్ వర్కర్లను పనిలోప్రవేశించమని కోరడమేకాక సానుభూతి సమ్మెనుజరిపిన టాక్సీవారలు బొంబాయి విద్యుచ్ఛక్తి మరియు రవాణా సంస్థ పనివారలను తమతమ ఉద్యోగవిధులలో చేరవలసినదిగా కోరారు.

బొంబాయిలో ప్రయాణికుల బస్సుల రాకపోకలు తిరిగి పునరుద్ధరింప బడినవి. పనివారలంతా ఇట్లు ఇట్లుగా తమ పనులలో చేరుతున్నారు.

మున్సిపల్ వర్కర్ల కరువు భత్యం లో 25 శాతాన్ని పెంచాలన్న ప్రధాన డిమాండుపై ఈ సమ్మె ప్రారంభించ బడిన సంగతి పత్రికా పాఠకులకు విదితమే.

పెరుగుతున్న ధరలు నిర్బంధ డిపాజిటు పథకానికి వ్యతిరేకంగా గూడా సమ్మెదార్లు పిలుపునిచ్చియుండిరి. నేడు బొంబాయి నగరంలో అన్ని పారిశ్రామిక వ్యాపార సంస్థలు తెరువ బడినవి. సబర్బన్ రైళ్ళు యథాప్రకారముగా ఉద్యోగులను పనివారలను ఇతర ప్రజలను చేరవేస్తున్నాయి.

డాక్ వర్కర్ల సమ్మె ఉపసంహరణ

రెండురోజుల బట్టి కొనసాగింపబడుతున్న డాక్ పనివారల సమ్మె నేడు ఉపసంహరింప బడినదనీ రేపు మొదటి షిఫ్టులోని 12 వేల కార్మికులు పనిలోకి వచ్చారు. వీరు సోమవారము ఉదయం నుండి సమ్మెచేస్తున్న మున్సిపల్ పనివారలకు సానుభూతి సూచనగా సమ్మెలోకి దిగారు. ఇప్పుడు రేవులో గోకలలోనికి సామానును ఎక్కించుట దింపుట మొదలగు పనులు యథాస్థితికి వచ్చాయి.

బొంబాయి రేవు మరియు డాక్ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు ఎస్. ఆర్. కులకర్ణి ఒక ప్రకటనలో సమ్మె ఉపసంహరింప బడినందున ప్రభుత్వం నిర్బంధాలలో ఉంచిన యూనియన్ నాయకులను కార్యకర్తలను విడుదలచేయాలని కోరారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి కన్నంవార్ మున్సిపల్ వర్కర్లు ఇతరులు సమ్మెను ఉపసంహరించినందుకు అభినందించారు.

అమ్మకం పన్ను విధానం సమీక్ష

హైద్రాబాదు, ఆగస్టు 21

న్యూఢిల్లీలోని అప్లయిడ్ ఎకనామిక్సు రిసర్చి జాతీయ మండలి డైరెక్టరు జనరలు డా॥ వి. వి. లోకనాథన్, తన ఆంధ్రప్రదేశ్‌లోని అమ్మకంపన్ను ఆచరణ విధానాన్ని గూర్చిన సమీక్షలో, రెండు లక్షల రూపాయల పై బడ్డ అమ్మకాలపై పన్ను విధించే అధికారం సీనియరు ఉద్యోగులే నిర్వహించాలనీ, వర్తకులదుకాణాల ఆవరణలను వాణిజ్య పన్నుల ఉపలధికారి గాని అంతకు సైతరగతి ఉద్యోగులే తనిఖీ చేయాలని సిఫార్సు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ సిఫార్సులను కొద్దిపాటి మార్పులతో అంగీకరించిరి. దీని ప్రకారం మూడు లక్షలపై బడ్డ వ్యాపారం పై పన్ను విధించే అధికారం వాణిజ్య పన్నుల అధికారికి వుంటుంది.

హైద్రాబాద్ హిందీప్రచారసభ పరీక్షలు

హైద్రాబాద్, ఆగస్టు 21

ఆగస్టు 24నుండి 26 వరకు హైద్రాబాద్ హిందీప్రచార సభ ఫైనల్ హిందీ పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్షలందు 2250 మంది అభ్యర్థులు కూర్చుంటున్నారు.

శ్రీ కంజిలాల్ పదవీ స్వీకారం

తంతి తపాలా వ్యవహారాల మండలి కొత్త సభ్యుడు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

శ్రీ ఎస్. కె. కంజిలాల్ తంతి, తపాలా వ్యవహారాల మండలి క్రొత్త సభ్యుడుగా (సరఫరాలు, ఉత్పత్తి) పదవిలో చేరాడు.

పబ్లిక్ రంగంలో వరసగా రెండు సంస్థలకు- హిందుస్థాన్ కేబుల్స్ సంస్థకూ ఆతర్వాత ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌కూ మేనేజింగ్ డైరెక్టరుగా పనిచేస్తూ ఉండడం వల్ల శ్రీ కంజిలాల్‌కు ఉత్పత్తి పద్ధతులు, ఉత్పత్తికి సంబంధించిన సమస్యల విషయంలో మంచి అనుభవం ఉన్నది.

ఆయన తంతి, తపాలా శాఖకు చెందిన వర్కుషాపులు, స్టోర్సులు, పరీక్షా సంస్థలపై అజమాయిషీ వహిస్తారు.

ఒప్పందంపై కువైట్, కొలంబియా సంతకాలు

లండన్, ఆగస్టు 20

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందంపై కువైట్, కొలంబియా, వెనుజుయెలా నిన్న సంతకాలు చేసినవి. వీటిని కలుపుకుంటే మొత్తం 61 దేశాలు దీనిపై సంతకాలు చేశాయి లండన్‌లో.

దేశంలో సరిక్రొత్తగా జనరల్ ఎన్నికలు జరుగాలి

నేటిప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని డాక్టర్ లోహియా

న్యూఢిల్లీ, ఆగస్టు 21

గత అక్టోబరులో భారతదేశంపై చైనా దండయాత్ర తర్వాత ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం పోయిందని అందువల్ల కేంద్ర మంత్రి మండలి రాజీనామా ఇవ్వాలని సరక్రొత్తగా జనరల్ ఎన్నికల జరిపించాలని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా నేడు లోకసభలో కోరాడు.

ఆచార్యకృపలానీ ప్రభుత్వంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై మూడవనాటి చర్చలో పాల్గొంటూ డాక్టర్ లోహియా "జాతికి ఈ ప్రభుత్వం అవమానాన్ని కలిగించినందున ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తాము ప్రకటిస్తున్నామన్నారు".

డాక్టరు లోహియా గంటసేపు చేసిన ప్రసంగంలో ప్రభుత్వ దేశీయ మరియు విదేశాంగ విధానాల సమర్థించారు. మనజాతి ప్రస్తుతం పట్టిపీడిస్తున్న వివిధ అనర్థాలకు ప్రధాని నెహ్రూయే కారణమన్నారు.

"శ్రీ నెహ్రూపట్ల వ్యక్తిగతంగా నాకెట్టి ద్వేషంలేదు ఆతని ప్రభుత్వ విధానాలకు సంబంధించే ఈ విమర్శ చేస్తున్నాను" అని అన్నారు డా॥ లోహియా.

మన దేశములో 27 కోట్ల ప్రజలు రోజుకు మూడు అణాలఆదాయంతో జీవిస్తున్నారు. యిక ఒక్కొక్క వాణిజ్య వేత్త కుటుంబం రోజుకు మూడులక్షల చొప్పున సంపాదిస్తున్నది. దేశం స్వాతంత్ర్యం పొందిన పదిహేను సంవత్సరాల అనంతర పరిస్థితి ఇది.

దేశం సంతృప్తికరమైన అభివృద్ధిని సాధించకపోవడానికి ప్రధాన కారణం ప్రభుత్వకార్యకలాపాలన్నివిదేశాభావంలో జరుపబడుతుండటమన్నారుటీరు. నేను కేవలం హిందీని కోరడంలేదు. ప్రజలు తమ మాతృభాషలందు అన్ని వ్యవహారాలు జరుపుకోడానికి పూర్తి అవకాశాలు ఇవ్వాలనే నాకోర్కెఅని అన్నారు. నేడు అధికారంలో ఉన్నవారు వ్యాపారస్తుల తొత్తులుగా పని చేస్తున్నారని అందువల్లనే దేశంలో విపరీతంగా అవినీతి ప్రబలిందని ఆరోపించారు. ఆరున్నర ఎకరాలలోపు భూకమతాలపై శిస్తు వసూలుచేయరాదనిగూడా డా॥ లోహియా కోరారు. ప్రధాని నెహ్రూ తాము చేసిన తప్పిదాలకు ఎన్నడూ విచారించలేదు. చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి తగ్గట్టూ మనదేశాన్ని పటిష్ఠం చేసుకోలేకపోయినందుకు తాము సిగ్గుపడుతున్నామని, ప్రధాని తమ బాధ్యతను సరిగా నిర్వర్తించలేదని అన్నారు డా॥ లోహియా.

డా॥ లోహియా ప్రసంగానికి ప్రతిపక్షాలు పలుమార్లు హర్షధ్వానాలు చేశాయి. లోహియా ప్రసంగించి తమ స్థానంలో కూర్చోబోతుండగా స్వామి రామేశ్వరానంద (ఇం) ఆనందముతో ఆలింగనం చేసుకున్నారు.

మురార్జి ప్రసంగం

నేటి చర్చలో పాల్గొన్న కేంద్ర ఆర్థికమంత్రి మురార్జీదేశాయి ప్రభుత్వ ఆర్థిక విధానాల సమర్థించారు. పంచవర్ష ప్రణాళికల అమలుకై తీసుకొంటున్న చర్యల వివరించారు. డా॥ లోహియాఆరోపణలకు మొరార్జీసమాధానము చెబుతుండగా ప్రతిపక్షాలు గోలచేశాయి. ఆర్థికమంత్రి చర్చలో పాల్గొంటున్నప్పుడు సభలో డా॥ రామ్‌మనోహరు లోహియాలేరు. ప్రజాస్వామ్యదేశాలలో ప్రణాళికలు విజయవంతంగా అమలుజరిపి క్రమబద్ధముగా ప్రగతిని సాధించవచ్చని ప్రపంచానికి భారతదేశం నిరూపిస్తున్నదన్నారు శ్రీ దేశాయి తమ ప్రసంగంలో.

ధూల్‌పేటలో ఘర్షణ

హైద్రాబాదు, ఆగస్టు 21

ధూల్‌పేట ప్రాంతంలో రెండువర్గాలు కత్తులతో ఘర్షణపడి నందువల్ల ఒకరు చనిపోయారు. ఇద్దరు గాయపడినారు.

ఈ ముఠాలు రెండు జూదమూ బొగసారా భట్టీల వ్యాపారం చేస్తుంటాయని పరస్పరం లాభాల పంచుకొనడంలో తగగాదా వచ్చిందని చెప్పబడుతున్నది. గాయపడిన వ్యక్తులు పోలీసులు అరెస్టు చేసి ఆస్పత్రిలో చికిత్సకై చేర్చారు.

యోత్‌మల్‌లో ప్రమాదం

రాష్ట్రపతి సానుభూతి సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

రాష్ట్రపతి డాక్టరు యస్. రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు ఈ క్రింది సందేశం పంపారు.

ఎటోమాబ్‌లో ఘోర ప్రమాదం జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయారనీ మరికొంతమందికి తీవ్రమయిన గాయాలు తగిలాయనీ తెలిసి చాలా విచారించాను. మృతి చెందిన వారి బంధువులకూ, క్షతగాత్రులకూ నా హృదయపూర్వక సానుభూతి.

చైనా ఆరోపణలు:

భారత సైనికులు కవ్వింపు చర్యల సాగిస్తున్నారట

హాంగ్ కాంగ్, ఆగస్టు 21

గత నవంబరు 22వ తేదీన చైనా యుద్ధ విరమణను ప్రకటించినప్పటి నుండి ఇండియా-చైనా సరిహద్దులోని వాస్తవధీన శ్రేణిలోకి భారత సైనికులు విమానాలు నిరంతరంగా చొచ్చుకొనివస్తున్నాయని నవచైనావార్తా సంస్థ నేడు ఆరోపించింది,

1962 డిసెంబరు నుండి 1963 జులైలోగా 24 మార్లు భారత సైనికులు ఇట్టి ఉల్లంఘనలు జరిపారని చైనా సిక్కిం సరిహద్దులో నాథులాను భారత సైనికులు దాటి వచ్చారని దురాక్రమణ ఉద్దేశ్యంతో నిర్మాణపు పనుల చేస్తున్నారని గూడా ఈవార్తా సంస్థ పేర్కొన్నది.

ప్రధాని నెహ్రూకు సోవియట్ మద్దతు

ఇండియా చైనా సరిహద్దు వివాదంలో రష్యా భారత దేశానికి మద్దతు ఇస్తూ సామ్రాజ్యవాదులను గూడా తలదన్ను తున్నదని చైనావార్తా పత్రికలు నేడువిమర్శించాయి. ప్రధాని నెహ్రూ దురుద్దేశ్యాలకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక పావదాబాగా తోడ్పడుతున్నదని పెకింగు పీపుల్స్ డైలీ వ్రాసింది. చైనాకు వ్యతిరేకంగా భారత దేశం కల్పించ చేస్తున్న ప్రచారానికి ఒక్క సోవియట్ పత్రికలే తోడ్పడుతున్నాయని గూడా చైనా పత్రికలు వ్రాశాయి. చైనాతో ఇండియాకుగల వివాదంలో రష్యా భారత దేశానికి మద్దతు ఇస్తున్నదని చైనా ప్రభుత్వం బహిరంగంగా ఆరోపించడం ఇదే ప్రథమం.

అత్యవసర పరిస్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 21

విదేశీదురాక్రమణవల్ల భారత దేశ భద్రతకు భంగం వాటిల్లినందున అత్యవసర పరిస్థితి ప్రకటించ బడినదనీ, ఆ ప్రమాదం యిప్పటికీ తొలగనందున అత్యవసర పరిస్థితిని రద్దుచేయాలని ప్రభుత్వం రాష్ట్రపతికి సలహా యివ్వడానికి వుద్దేశించ లేదనీ కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి లోకసభలో శ్రీయుతులు హరివిష్ణుకామత్, ప్రకాశ్ వీర శాస్త్రి, బహదూర్ సింగ్‌ల ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియచేశారు.

ఆలేరులో జనరల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపు

నల్గొండ, ఆగస్టు 21

రు.3 లక్షల వ్యయంతో ఆలేరులో జనరల్ ఇంజనీరింగ్ వర్కుషాప్ ఏర్పరచబడుతుంది. వర్తమాన సంవత్సరములో ఈ వర్కుషాప్‌పై రూ 80 వేలు ఖర్చువేయబడుతుంది. గ్రామీణ పారిశ్రామికులకు ఈ వర్కుషాప్‌లో శిక్షణ సౌకర్యాలు కల్పించబడటమేకాక దీనిలో ఆధునిక వ్యవసాయ పరికరాలు ఉత్పత్తి చేయబడుతవి. పారిశ్రామికులు ఆధునిక యంత్రపు పనిముట్లు కొనుక్కోవడానికి రూ 25 వేలు ఇవ్వాలని పారిశ్రామికవాడకు ఏర్పరచడానికి రు. 25 వేలు ఖర్చు చేయాలనిగూడా నిర్ణయింపబడినది.

జవాన్ల కుటుంబీకులకు ఉచిత వైద్య సహాయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తరువులు జారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 21

అత్యవసర పరిస్థితిలో యుద్ధ చర్యలు నిర్వహిస్తూ మరణించిన సాయుధ బలాల తాలూకు జవాయరు కమిషన్‌డు ఆఫీసర్లు, అదరు రాక్సు వారి కుటుంబీకులకు ఉచితముగా వైద్య సదుపాయాలను మంజూరు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

కుటుంబ యజమాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బయట సేవచేస్తుంటే గూడా ఉచితంగా వైద్య సహాయం చేయబడుతుంది. ఈ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులన్నిటిలోను ఈ సహాయం అందించబడుతుంది.

చాలా ఇతర రాష్ట్రాలు గూడా యిట్టి సౌకర్యాలను ప్రకటించాయి.

కోసినది రింగ్ బండ్‌కు గండి

పాట్నా, ఆగస్టు 21

దాల్వావద్ద క్రొత్తగాకట్టిన వలయాకారపు ఆనకట్టకు గతరాత్రి కోసి నదివరదలు చేసిన గండిని పూడ్చడానికి ప్రయత్నం జరుగుతున్నది.

ఈ నది పశ్చిమ గట్టు వద్దగల స్లుయిస్ గేటుకు సమీపంగా గండి పడింది. ఈ గండిద్వార వస్తున్న వరద నీరు పరిసర ప్రాంతాలను చించివేస్తున్నది. అర్కోర్ గ్రామం వద్ద బుర్జీ గండాన్ ఎడమగట్లను కోసి వేస్తున్నది.

హైవేస్ డిపార్ట్ మెంట్‌లో రిట్రెంచి మెంట్

హైద్రాబాద్, ఆగస్టు 21

హైవేస్ డిపార్టు మెంటు వారుతమ రోడ్డు డివిజన్ నుండి 70 మంది గ్యాంగ్ మజ్దూర్లను 60 మంది మేస్త్రీలను రిట్రెంచి చేశారు.

వెనుకబడినతరంగతములు

ఆర్థిక స్థోమతును బట్టి నిర్ణయించాలని భారత ప్రభుత్వ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 21

వెనుకబడిన తరగతుల అఖిలభారత జాబితాను తయారుచేయనవసరము లేదని భారతప్రభుత్వం 1961 మే నెలలో నిర్ణయించింది. తమ రాష్ట్రాలోని వెనుకబడిన తరగతుల జాబితాలను తయారుచేసుకొనేబాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించబడింది. కులాలను బట్టిగాక, ఆర్థికస్థోమతునుబట్టి అభ్యర్థుల వెనుకబడినతనాన్ని నిర్ణయిస్తే మంచిదని భారతప్రభుత్వము అభిప్రాయమని రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయబడింది.

మైసూరు, పంజాబు, ఒరిస్సా రాష్ట్రాలు అభ్యర్థుల ఆర్థికస్థోమతును బట్టే వెనుకబడిన తనాన్ని నిర్ణయిస్తున్నాయి. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు యిదివరకటినుంచి యీ సూత్రాన్ని అనుసరిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలు ఈ విషయాన్ని యింకా పరిశీలిస్తున్నాయి.

ఈవాళ లోకసభలో శ్రీ హరి విష్ణు కామత్, శ్రీ శ్యామ్ లాల్ శరాఫ్, శ్రీ పి. కె. దేవ్‌లు అడిగిన ప్రశ్నకు సమాధానముగా దేశీయాంగ శాఖ ఉపమంత్రి, శ్రీ మతి ఎమ్. చంద్రశేఖరు పై సమాచారం తెలియజేశారు.

మసీదుకూలి 50 మంది మృతి

నాగపూర్, ఆగస్టు 21

యోత్‌మల్‌లో ఒక మసీదు కూలి దాదాపు 110మంది నిన్న నీరిలో అధికంగా స్త్రీలు, పిల్లలే కలరు. మరణించారు. మరో 69 మంది గాయపడినారు. గాయపడినవారు ఆస్పత్రిలో చేర్చబడినారు.

స్వస్తిక్ మాన్యు ఫాక్చరింగ్ పనివారల సమ్మె

హైద్రాబాద్, ఆగస్టు 21

వార్షికబోనస్‌ను ఇవ్వాలనికోరుతూ స్వస్తిక్ మాన్యుఫాక్చరింగ్ మరియు గుంటి అండ్‌కో ఉద్యోగులంతా అరురోజుల పనిమానివేసి సమ్మెను కొనసాగిస్తున్నారు.

వినాయక చవితి మహోత్సవములు: కార్యవర్గంఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 21

ఆగస్టు 23 వ తేదీ శుక్రవారము రాత్రి 8 గం॥ లకు ధర్మదాయ శాఖా మంత్రిణి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మిచే వినాయక చవితి మహోత్సవములు శ్రీ మహారాజా ప్రతాప్ యువజన సంఘము మహాకాళి మందిరము రాంకోట్‌వద్ద ప్రారంభించబడును. శ్రీ వాసుదేవ కృష్ణాజీ నాయక్ (డిప్యూటీస్పీకర్) అధ్యక్షత వహించెదరు.

ఈ వినాయక మహోత్సవముల కొరకు ఈ క్రింది కార్యనిర్వాహక వర్గాన్ని 20-8-68 తేదీన అవ్వారు పిళ్లల్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశములో ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ లాల్‌చంద్ జైన్ ఉపాధ్యక్షులు: వై. వెంకటేశ్వర్‌రావు కార్యదర్శి: కె. యస్. నిత్యానంద్‌రావు, సహాయ కార్యదర్శి: కె. విశ్వనాథ్, కోశాధికారి: పి. వెంకట్ స్వామి గ్రంథాలయ కార్యదర్శి: డి. లక్ష్మయ్య.

—....

బోటు ప్రమాదంలో 15 మంది మృతి

జల్‌పాయ్‌గురి, ఆగస్టు 21

తిస్తా నదిలో మొన్న బోటుమునిగి అందు గల 15 మంది చనిపోయినారని తలచబడుతున్నది.

ఇంతవరకు ఎవరి శవాలు దొరకలేదు.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత సైనమీ కెట్టికారణము వల్ల సైన స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. షరా! ఆదివారము నాడు కూడా తెరువబడియుండును.

సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి సాయంత్రము 9 వరకు.

మేనేజర్ కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

కాంవల్లి చమన్, సయీదియాలాగ్జ్ ఎదుట, పల్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్- (ఆం. ప్ర.)

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

1000 మంది రోగులకు ఒక సీసా మందు ఉచితముగా ఇవ్వబడును. త్వరపడి ఇంగ్లీషులో వ్రాయండి.

Bengal Chikitsa Kendra
P. O. Lal Pigha [Gaya]

9 వ వారం!

బాక్సాఫీసు అనుబంధాలు

కథనము రామకృష్ణ, శ్రీధరమ్

దీపక్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు కృష్ణా-నల్లగొండ రేపటి నుండి:

రీగల్ - సైదాబాద్

అమర్ - చిల్కలగూడ

రేపు, శని, ఆదివారములు

ప్రతి రోజు

ఉ॥ 11-30 గం॥

నేడు సా॥ 2-30 కు

తగ్గింపు రేట్లపై

ప్రత్యేక మ్యాట్నీ.

విజయా వారి:

మిస్సమ్మ (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరావు, జమున, రేలంగి.

నటరాజ్

సికింద్రాబాద్

శోభకృత్ సం॥ భాద్రపద శుద్ధ తదియ
ప 2-47 ఉ॥ ప 12-25
రా వ 9-35 మొ: 11-20 వరకు
(శాలివాహన శకము: 31-5-1885)
22-8-1968 గురువారము

"గురుఁడెవ్వఁడైననగు నివ్వెరపుపడేశించు వాఁడ వేల్పుగ శ్రద్ధా పరమతి గావలయుజనన మరణంబులు శ్రద్ధలేని మనుజునిఁ బొందువున్".

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

22 ఆగస్టు 1968

గురువారము

కామరేడులకు జ్ఞానోదయం కలుగలేదు

—(o)—

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ పత్రికల వారితో మాట్లాడుచు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమ్యూనిస్టులను గురించి ప్రత్యేకించి పెకింగ్ భక్త గణాన్ని గురించి తెలిపిన విషయాలు చాల ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నవి; పశ్చిమ బెంగాల్ రాష్ట్రములో అజ్ఞాతంగా తమ ప్రచ్ఛన్న కార్యక్రమాలను కొనసాగించుచున్న యీ పెకింగ్ భక్త గణము జైళ్ళలో నిర్బంధింపబడియున్న కమ్యూనిస్టులతో రహస్యముగా సంబంధములను యేర్పరచుచుంటున్నదని, యీ విషయాన్ని నిరూపించడానికి కావలసిన సాక్ష్యము తమ వద్దగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ పత్రికలవారికి వెల్లడించినారు. బెంగాల్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీలోని చైనా అనుయాయుల విచ్ఛిన్నకర కార్యక్రమాలు యీ మధ్య యెక్కువయినవని గూడ శ్రీ సేన్ తెలిపినారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రములోని చాల ప్రాంతాలయందు గోడలమీద చైనా అనుకూల పోస్టర్లు కనిపించినవని, యీ పోస్టర్లు చేతితో వ్రాయబడినవి కనుక వెంటనే చర్యలు తీసుకొనుటకు సాధ్యము కాలేదని, కొద్ది రోజులలోనే పెకింగ్ అనుచర కమ్యూనిస్టుల విచ్ఛిన్నకర కార్యకలాపాలను ఆపివేయడానికి తగిన చర్యలను తీసుకొనగలమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ప్రకటించినారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సేన్ పెకింగ్ భక్తుల కార్యక్రమాలను గురించి వెల్లడించిన విషయాలను పరిశీలించిన వారికి భారతీయ కామరేడులకు యింకను జ్ఞానోదయము కలుగలేదను విషయము స్పష్టముకాగలదు. ఒక్క బెంగాల్ రాష్ట్రములోనే కాదు; దాదాపుగా భారతదేశములోని ప్రతి రాష్ట్రములోను కామరేడులు విచ్ఛిన్నకరమైన, దేశద్రోహకరమైన, కార్యక్రమాలకు తిరిగి పూనుకుంటున్నారు. ఇటీవలనే మన రాష్ట్రములో జైళ్ళనుండి విడుదల అయిన కామరేడులు చాలచోట్ల అభ్యంతరకరమైన ప్రసంగాలను చేయుచున్నట్లు వార్తలు అందుచున్నవి; అయిదారు నెలలు కారాగార వాసము అనుభవించినా కామరేడుల మనస్తత్వములో గాని, దృక్పథములోగాని యెంత మాత్రమును మార్పురాలేదని యీ అభ్యంతరకరమైన చైనా అనుకూల ప్రసంగాలవలన స్పష్టమగుచున్నది. బహిరంగముగా చైనావిధానాలను సమర్థించుచు యీ చైనా అనుచర కామరేడులు ప్రకటనలను చేయుచున్నారు; యిది చాల తీవ్రమైన విషయము. ఇటువంటి చైనా అనుకూల ప్రకటనలు మనదేశ రక్షణ కార్యక్రమాలకు భంగకరమైనటువంటివి.

నిజానికి చైనా వ్యతిరేక, మాస్కో మార్గ కామరేడులు విచ్ఛిన్నకర కార్యక్రమాలకు సంబంధించినంతవరకు తప్పు వేమి తినలేదని చెప్పవచ్చును. చైనా అనుచర కామరేడులు రహస్యమన్నది లేకుండా బహిరంగముగానే దేశద్రోహకరమైన, జాతీయ వ్యతిరేకమైన కార్యక్రమాలను కొనసాగించుచున్నారు. ఇక మాస్కో మార్గ కామరేడులు మాత్రము మీదికి జాతీయ వ్యతిరేకులుగా కనుపించక పోయినప్పటికిని మాటలలో చేతలలో మాత్రము దేశద్రోహక బుద్ధినే ప్రదర్శించుచున్నారు; ఒక వైపున మొన్నటి వరకు శ్రీ నెహ్రూ విధానాలను, ప్రభుత్వాన్ని సమర్థించుచున్నటుల నటించినవారే యీ రోజు అవిశ్వాస తీర్మానానికి సిద్ధమయినారు. దేశ రక్షణకు, చైనా కమ్యూనిస్టుల దురాక్రమణను తట్టుకొనడానికి అత్యవసరమైన ప్రతి కార్యక్రమాన్ని భారత కామరేడులు తీవ్రముగా వ్యతిరేకించుచున్నారు; పరోక్షముగా భారత కామరేడులు తమ చైనా సోదరులకు, అండగా నిలబడుతున్నారని చెప్పకతప్పదు. ఇటువంటి పంచమాంగదళాల ఉనికి దేశ భద్రతకు చాల ప్రమాదకరమైనది. పన్నులు భారమైనా దేశ రక్షణకు అత్యంత అవశ్యకమైనవి; మన వైమానిక శక్తిని పెంపొందించుకొనడానికి అమెరికా, బ్రిటన్ తదితర దేశాల వైమానికులతో కలిసి మన వైమానికులు శిక్షణ నిమిత్తము సంయుక్త వైమానిక విన్యాసాలను చేయకతప్పదు; యిందువలన మనము యేకూటమిలోను యిరుక్కొనడములేదు; మన స్వాతంత్ర్యానికిగాని, తటస్థ విదేశాంగ విధానానికి గాని భంగము కలుగడములేదు. అయినప్పటికినియేవో కొన్ని దురుద్దేశ్యాలతో భారత కామరేడులు-చైనా, మాస్కో మార్గాలు అన్న భేదము లేకుండా-యీ రక్షణ చర్యలను వ్యతిరేకించుచున్నారు. భారత కామరేడుల కుటిల ప్రయత్నాలను, ద్వ॥ ద్వపరిశీలన దేశ ప్రజలు జాగ్రత్తగా గమనించగలరనుటలో యెంత మాత్రమును సంబంధియములేదు. ఈ రోజు భారత కమ్యూనిస్టు పార్టీలో రెండు ముఠాలు పని చేయుచున్నవి; ఒకటి అధికార, మాస్కో వర్గము. మరొకటి చైనాను అనుకూలమైన వర్గము. చైనా అనుకూల కామరేడులు ప్రత్యామ్నాయ పక్షమునే నడిపించుచున్నారని చెప్పుటకు తగిన ఆధారములు కనిపించుచున్నవి. భారత కమ్యూనిస్టు పార్టీలోని "అంతర్గత పోరాటము" సంగతి యేమయినప్పటికిని దేశ రక్షణకొరకు, జాతీయ భద్రత కొరకు పంచమాంగదళాలను జాగ్రత్తగా కనిపెట్టవలసి యుండును.

వాల్మీకిని గురించి నాకు తెల్సినంతగా మరెవ్వరికీ తెలియదు : కవిసమ్రాట్

విశ్వనాథ మధ్యాక్కరలను ఆంగ్లంలోనికి అనువదిస్తే నోబుల్ బహుమతికి అర్హం కాగలదని ఆచార్య ఖండవల్లి ఆశాభావం

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 21

"వాల్మీకిని తెలుసుకోవడం అసంభవం. అతని స్వభావం ఎవ్వరికీ తెలియదు. వాల్మీకిని గురించి నాకు తెలిసినంతగా ఇంతవరకు రామాయణాలు వ్రాసినవాళ్ళెవరికీ తెలియదంటే నన్ను కోప్పడకండి. అద్వైతం, నాస్తికత్వం, విశిష్టాద్వైతం ఇత్యాదివన్నీ వాల్మీకిలో మూర్తీభవించినవి. ఆయన ఎప్పుడు ఎందుకు ఎమాట వ్రాస్తాడో తెలియదు. తులసీదాసు రామాయణంలోసూ కూడా వాల్మీకి తన రామాయణంలో తలపెట్టిన మహాఅర్థంలేదు. (ఏమీ అనుకోకండిసుమా) ఆయన కథా కథన శిల్పం అమోఘమైనది. ఆశ్చర్యకరమైన వ్యంగాలు విసురుతాడు. ఆయన రామాయణంలో అలాంటివి వందలకొద్దీ ఉన్నాయి. వాల్మీకిని అట్లా చదువలేనివాడు తెలుగు చేయనక్కర లేదు. కానీ వాడికి మోక్షం వస్తుంది. వాల్మీకి రామాయణాన్ని నేను ఎట్లా అర్థము చేసుకున్నానో అట్లా వ్రాశాను. నేను ఎట్లా అర్థం చేసుకున్నదీ మొదట మీరు అర్థం చేసుకోవాలి" అని కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అన్నారు.

విశ్వనాథ సాహితీ సమితి ఆధ్వర్యాన జరిగిన ఒక సమావేశంలో కవిసమ్రాట్ ప్రసంగిస్తూ పై విధముగా అన్నారు. రామాయణం ఒక అపూర్వమైన విజ్ఞానకోశమనీ, అందులో వాల్మీకి ప్రతి అక్షరానికీ ఒక విశిష్ట ప్రయోజనాన్ని చేకూర్చాడనీ, ఆయన మహాశిల్పాన్ని ప్రదర్శించాడనీ తనకు తెలిసినంత భాగా రామాయణాలు వ్రాసిన ఇతరులెవ్వరికీ తెలియదనీ కంఠోక్తిగా చెప్పారు.

నేటి సమావేశ సందర్భంలో కవిసమ్రాట్ మాట్లాడుతూ ఉండగా సభలో నవ్వులు వినిపించాయి. దానితో శ్రీ సత్యనారాయణ కోపావిష్టులై ఇలాఅన్నారు: "నేను మాట్లాడేప్పుడు అందరూ నవ్వుతారు. ఎందుకు నవ్వుతారో అర్థంకాదు. సీరియస్‌గా చెప్తూన్నప్పుడూ నవ్వుతారు? ఎందుకు? పళ్లు ఉన్నాయిగనుకనా? లేదా ఎగతాళి చేయడానికా? నేను మీకన్న దారుణముగా ఎగతాళి చేయగలను. నేను ఎగతాళి చేయడం ప్రారంభిస్తే ఇక్కడ ఎవ్వరూ నిలువలేరు. అసలు దీనికంతకూ కారణం ఆధునిక విద్యా విధానమే. మహా విషయాలను అర్థం చేసుకోలేక పోవడానికి ఆధునిక విద్యా విధానమే కారణం" అని సభికులను తీవ్రముగామందలించారు.

ఈ సభకు ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షత వహించారు. శ్రీ లక్ష్మణమూర్తి ప్రార్థనతో సభాకార్యక్రమం ఆరంభమైనది. పలువురుసాహితీవేత్తలు, సాహితీ అభిమానులు హాజరయినారు.

ఏదైన ఒకపుస్తకం గొప్పతనం మా అవధాని (డా॥ దివాకర్ల వెంకటావధాని) చెప్పినట్లుగా మీ రెవ్వరూ చెప్పలేరనీ, నా మధ్యాక్కరల గురించి చెపుతూంటేఇంతభాగా వ్రాశానా అని నాకు అనిపిస్తున్నదనీ శ్రీ సత్యనారాయణ అన్నారు.

మధ్యాక్కరలు ఆంగ్లానువాదం

శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంమాట్లాడుతూ ఎర్రాప్రగడ తర్వాత [అంటే 600 సంవత్సరాల అనంతరం] తిరిగి మధ్యాక్కరల స్థాయిని ఉద్ధరించినది విశ్వనాథవారనీ, అందులో వారి భక్తి భావం విశేషంగా కనిపిస్తుందనీ, దానిని ఆంగ్లంలోనికి అనువాదం చేయడానికి ప్రయత్నంచేశాననీ వివరించారు. తాము చేసిన అనువాదాలలో కొన్నింటిని చదివి విన్పించారు.

రామాయణాన్ని వ్రాసి విశ్వనాథవారు తరించారు. అలాగే దాన్ని ఇంగ్లీషులోకి అనువాదంచేసి నేను తరించదలచాను. ఆంగ్లములో వాళ్ళని ప్రపంచ అంతటా ఉంచితే ఇకనోబుల్ ప్రైజుకుఅర్హతమపుతుందని భావిస్తాను.

నాకుఇంగ్లీషు భాషమీద ఆధిపత్యం ఉందని కాదు నేనీ అనువాదం చేయడం ఆంధ్రుల ప్రతిభపైకి తెలియాలంటే వారి రచనలను ఇంగ్లీషులోనికి తప్పోఒప్పో తర్జుమా చేయాలి. హిందీలోనికియినా చేయాలి.

నేను కొంత చేశాను. అది అంతటితో ఆగిపోయినది" అని తెలిపారు ఆచార్య ఖండవల్లి.

తర్వాత శ్రీమాన్ శిరోమణి చలచల్ల రంగాచార్యులు, సమావేశకర్త శ్రీ కె. నరసింహారెడ్డి విశ్వనాథను ప్రశంసిస్తూ కవితా గానం చేశారు.

భక్తుడు - కవి

అనంతరం డా॥ దివాకర్ల వెంకటావధాని ప్రసంగిస్తూ తెలుగు శతకవాఙ్మయపు విశిష్టత పెరగడానికి విశ్వనాథ వారి మధ్యాక్కరలు బహుధా దోహదం చేసిందంటే అతిశయోక్తి కాదనీ, శతకాల్లో కవి ఆత్మీయాంశం ఎక్కువగా గోచరిస్తుందనీ, కవి తాను భగవంతునితో నివేదించుకోవలసిన అనేక విషయాలను ఈ శతకాల ద్వారా వివరిస్తాడనీ అన్నారు.

డా॥ అవధాని ఇంకా ఇలా అన్నారు:-

"విశ్వనాథ వారి ఇతర పుస్తకాలలో కంటే మధ్యాక్కరలలో వారి వ్యక్తిత్వాన్ని గురించి తెలుసుకోవలసిన విషయాలు ఎక్కువగాఉన్నాయి. ఇప్పుడు వారికి రెండే రెండు చింతలున్నట్లు ఇటీవల మరొక సారి చెప్పారు. ఒకటి, భగవత్ చింతన, రెండు, సాహిత్య చింతన.

కొన్నేళ్ళ క్రితం వారి కొడుకు కాలధర్మం చెందడం వల్ల మానసికముగా వారికి పెద్ద దెబ్బ తగిలినది. ఆ విరక్తితో ఉద్భవించిన పద్యాలే ఈ విశ్వనాథ మధ్యాక్కరలు. ఈ మధ్యాక్కరలు అన్నీ చదివితే వారు కేవలం భక్తులుగానే వారు మహా యోగులుగా కనపడుతారు. యోగానికి సంబంధించిన విషయాలు ఇందులో ఎన్నో ఉన్నాయి.

వారి ప్రతి రచనలోనూ సనాతన సిద్ధాంతాల మీద. పూర్వకవుల మీద, లాక్షణికుల మీద వారికుగల విశ్వాసం అపారంగా కనిపిస్తుంది. కవి రచనల్లో ఉన్న దివ్యమైన శిల్పాన్ని అర్థం చేసుకోలేక పోతే ఆకవికి లోలోన ఎంతో బాధ కలుగుతుంది".

మధ్యాక్కరలలో విశ్వనాథ ఆత్మీయాంశం గురించి అనేక విషయాలు చెప్పారనీ వారి కవిత్వాన్ని గురించి కూడా అందులో చెప్పారనీ డా॥ దివాకర్ల చెప్పారు.

"విశ్వనాథవారి మనఃపరిపక్వత తాత్విక సిద్ధాంతాలకు సంబంధించిన విషయాలు అందులో కనిపిస్తాయి. వారి మనస్సుశివుని సాన్నిధ్యం కావాలని ఇప్పుడు కోరుతున్నట్లు వారి మధ్యాక్కరల వల్ల ద్యోతకమవుతున్నది. పరమోత్కృష్టమైన భావాలు వారిశతకాల్లో కనిపిస్తాయి. అపారమైన నమభక్తిని చాలా చోట్ల కనపరచారు.

వారు ప్రధానముగా భక్తుడు ఆతర్వాతే కవి అన్న భావం వారి శతకాలు చదువుతూ ఉంటే కలుగుతుంది, ఉపనిషత్తులు, భగవద్గీత, వ్యాసుని బ్రహ్మసూత్రాలలోని సారాంశమైన భావాలను గ్రహించి వారి రచన చేశారా అనిపిస్తుంది. వారి ప్రతి పద్యంలోనూ అది గోచరిస్తుంది.

విశ్వనాథ శైలి

విశ్వనాథవారి శైలి గురించి మాట్లాడుతూ వారి ప్రతి పుస్తకమూ సంస్కృత సమాసాలతో నిండి ఉందని కొందరంటారు. పాండురంగ మాహాత్మ్యము, ఆముక్త మాల్యదల లో అనేక పద్యాలు అర్థంగావు. అయినా చదువుతాము. ఇతరులను అడిగి తెలుసుకొంటాము. కానీ వాళ్ళను తిట్టము. వారు మహాకవులు కారని అనుకోము. కానీ ఆధునికులు ప్రౌఢగా వ్రాస్తే కవిత్వం వారికి రాదని తిట్టారు. అది కవుల దోషము కాదు" అన్నారు.

"ఈ శతకాల్లో ఎక్కడా సమాసం కన్పించదు. తెలుగుతనం ఉట్టిపడుతుంది. భావాలు అతి ప్రౌఢాలు. వేదాంత రహస్యాలు గంభీరముగా ఉన్నాయి. భాషఅతిసరళం. ఎక్కడో ఒక్కచోట మాత్రం సమాసం వాడినట్లున్నారు. ఈ శతకాలు చదువుతూ ఉంటే నాకు ఒళ్ళుపులకరిస్తుంది. వారి ప్రతి పుస్తకమూ అంతే. ఆధునిక యుగంలో వారు పుట్టడం మన అదృష్టం. విశ్వనాథ వారిని చూస్తుంటే తిక్కన, అల్లసాని, శ్రీనాథుడు ఇలా ఉండేవారని నాకు అనిపిస్తుంది" అని ప్రస్తుతించారు శ్రీ వెంకటావధాని.

ఏకైక నవల "ఏకవీర"

తర్వాత డాక్టరు బొడ్డపాటి కుటుంబరాయశర్మ మాట్లాడుతూ ఇలా అన్నారు: "సత్యనారాయణగారి నవలలోకెల్ల చెప్పతగినదీ, యావత్ భారత దేశంలో ఒకేఒకనవల ఏమిటో చెప్పమంటే "ఏకవీర" అని చెప్పాలి. వారు వ్రాసినవాట్లో ఏకవీర నుండి తెరచి రాజు వరకు వచ్చినది ప్రతిదీ విశిష్టమైనదే. ఏకవీరలో నవలాకర్తగా ఆయన వ్యక్తిత్వం కనిపిస్తుంది. ప్రతి అక్షరంలోనూ కర్తృహంకారం కనబడుతుంది భక్తి కూడా ఉంటుంది. కనీసం 20 పర్యాయాలు నేను ఏకవీరను చదివాను. నా కథ చదివినప్పుడుగానీ, నా పద్యం చదివినప్పుడు గానీ పొందని స్పందన ఏకవీర చదివినప్పుడు కలిగేది. హృదయాన్ని కదలించేది-"

చదువరులను ఆకట్టడానికి విశ్వనాథవారు అసాధారణ విషయాలు తీసుకుంటారనీ కానీ, అవి అసంభవాలు కావనీ, ఎక్కడో ఒక చోట జరిగేవే అనీ, వారు తమ నవలల్లో ప్రకృతివర్ణన, స్త్రీ, పురుషుల వయోవర్ణన సుదీర్ఘంగా చేస్తారనీ అన్నారు కుటుంబరాయశర్మ గారు.

"గడియారాన్ని వెనక్కి త్రిప్పాలని అంటారు విశ్వనాథ. అది సాధ్యం కాదు. లేదా కాలాన్ని తిరిగి పునఃస్థాపించాలని విశ్వనాథ వారు అనుకోవడంలేదు. అలా కాదనీ ఆయనకూ తెలుసు. (అలా జరిగితీరుతుందని ఒక సభికుడు మధ్యలో లేచి అరవడంతో సభా దృష్టిని, విశ్వనాథ దృష్టిని ఆకర్షించాడు)" అలాజరిగితే "మంచిదే" అని అన్నారు శర్మగారు.

విశ్వనాథవారు నవలా ప్రక్రియను చేపట్టడంతో నవలా వాఙ్మయానికి ఘనత వచ్చిందనీ, వారు ఆప్రక్రియను చేపట్టకుండా ఉంటేఇంత ఘనతవచ్చేది కాదనీ డా॥ శర్మకంఠోక్తిగాచెప్పారు.

శ్రీ వే. నారసింహారెడ్డి కృతజ్ఞతలతో సభ పరిసమాప్తమైనది.

60 కోట్ల ప్రజలను బానిసలుగా మార్చడమే చైనాప్రచారంలక్ష్యం

60 కోట్లమంది చీనీ ప్రజలను బానిసలుగా మార్చేందుకు పెకింగు పాలకులు ఒక బ్రహ్మాండమైన ప్రచారోద్యమాన్ని ప్రారంభించారు. అపవాదులతోనూ, ఘనముగా ధ్వనించే రాజకీయ నినాదాలతోనూ పెకింగు రేడియో, చీనీ పత్రికలూ ప్రజలకు విసుగుపుట్టించేటంతగా నిరంతరము ప్రచారము సాగిస్తున్నాయి.

ఈ ప్రచారాన్ని వినకుండా ఉండాలని చీనీ ప్రజలు కోరుకున్నా, దాని బారిపడకుండా ఉండగలిగే అవకాశం లేదు వారికి. ఎందుకంటే, రైళ్ళలోనూ ఆఫీసులలోనూ, నగరాలలోనూ, గ్రామాలలోనూ, ప్రజలు ఎక్కడ గుమిగూడితే అక్కడ లౌడ్‌స్పీకర్ల సహాయముతో చైనా పాలక వ్యవస్థ నినాదాలనూ, "సోలిస్టు పునర్నిర్మాణ కృషి "తాజా" ప్రగతి"నీ చెవులు రింగుమనేటట్లు ప్రజల మనస్సులలోకి పట్టించడానికి చైనా పాలకులు తాపత్రయ పడుతున్నారు.

ప్రచార యంత్రాంగము ఏర్పాటు చేయబడుతోందన్న నిర్ణయము ప్రకటించ బడగానే, ఈ శాన్య చైనాలో 117,283 మంది మధ్య చైనా దక్షిణ ప్రాంతములో దాదాపు 4 వేల మంది ప్రచార శాఖోద్యోగులు వెలిశారు. 1952 సెప్టెంబరు నాటికి ప్రచార శాఖోద్యోగుల సంఖ్య 29,20,000కు పెరిగిందని యాంగ్స్సూ డెయిలీ 1952 సెప్టెంబరు 12వ తేదీ సంచికలో ప్రకటించింది. గత పదేళ్లలోనూ వీరి సంఖ్య ఇంకా ఎంత పెరిగిందో తెలియదు. వీరేకాదు. ప్రచార రంగంలో వీరికి సహాయ పడేందుకు ప్రతి ప్రచార శాఖోద్యోగికీ నలుగురు చొప్పున జీతబత్తెంలేని స్వచ్ఛంద ప్రచారకులున్నారు.

చైనీయుల ప్రచార లక్ష్యాలు తరచు మారుతూ ఉంటాయి. ఒక్కొక్కప్పుడు అవి పరస్పర విరుద్ధముగా కూడా ఉంటాయి

మొదట్లో వారు ప్రజలను బుజ్జగించేవారు. రానున్న "స్వర్గ"పు సుఖాలను కొన్నిటిని చవినూపారు. ఇందువల్ల చైనా నాయకులకు ప్రజల అండదండలు లభించాయి. వారి ఉన్నత స్థానాలు బలపడ్డాయి.

ఈ విధముగా, చైనా నాయకులు బలంసమకూర్చుకున్నతర్వాత ప్రజల్లో రాజకీయ సైద్ధాంతిక ప్రబోధాలు ప్రారంభించారు. పార్టీ నాయకుల సిద్ధాంతాలను అంగీకరించని వారినీ, ఎదురు చెప్పినవారినీ విప్లవ వ్యతిరేకులుగా చిత్రించి వారిని సంఘంలోంచి వేరుచేసి, వారిని లొంగదీయడం అసాధ్యమైతే వారిని తుదముట్టిస్తారు.

"విప్లవవ్యతిరేకు" లందరూ అణగద్రొక్క బడ్డారో లేదో తెలుసుకునేందుకుగాను శ్రీమావ్ త్సేటుంగ్ "వందపూలు విరబూచనీ, వంద భావనా ధోరణులు వర్ధిల్లనీ" అనే ఉద్యమాన్ని ప్రారంభించారు.

శామ్యూల్ బంకర్

ఆ ఉద్యమము ప్రారంభమవడంతో దేశములోని ప్రజలంతా పార్టీ వ్యతిరేక అభిప్రాయాలను ప్రకటించారు. ఇది చైనా పాలకులకు ఆశ్చర్యాన్నీ, ఆగ్రహాన్నీ కలిగించింది. సామాన్య ప్రజలు పార్టీ వ్యతిరేకులయ్యారు. పార్టీ సభ్యులుసైతం పార్టీ విప్లవకారులయ్యారు. మేధావులు చైనా పాలక వ్యవస్థను విశేషముగా విమర్శించ మొదలు పెట్టారు. కళాశాలలూ, విశ్వవిద్యాలయాల విద్యార్థులు సైతం "విద్యాస్వేచ్ఛ" కావాలటూ ఉద్యమము లేవదీశారు. చైనాలో గందరగోళం ఏర్పడింది.

ఇలా స్వేచ్ఛగా అభిప్రాయాలు ప్రకటించిన "పుష్పాలు" అవాంఛనీయాలని మావ్ త్సేటుంగ్ పరిగణించారు వారినందరినీ "ఏరి వేశారు" తుదముట్టించారు.

ఆ తరువాత మితవాద వ్యతిరేకోద్యమము ప్రారంభించబడింది. అనేక వేల మందిని యీ ఉద్యమము కిందచంపివేశారు. నాలీలనుకూడా సిగ్గుతో తలవంచుకు పోటట్లు చేసేటంత భయంకరముగా పార్టీలో అవాంఛనీయ వ్యక్తుల బహిష్కరణోద్యమం, వారిని రూపుమాపే కార్యక్రమము నిర్వహించ బడ్డాయి.

ఆ సమయములో, చైనా ప్రచార యంత్రాంగము "మేటి ముందంజ" కార్యక్రమముపై దృష్టి కేంద్రీకరించింది. తరువాత అది "మేటి వెనుకంజ" కార్యక్రమముగా పరిణమించిన విషయము సర్వులకూ విదితమే.

చైనా ప్రచారంలో తాజా రంగు వలస విధానాన్నీ, సామ్రాజ్య విధానాన్నీ గర్హించడం, "శాంతి స్థాపన", "విమోచనోద్యమాలను బలపరచడమూను.

చైనా నాయకులంతా యెక్కడ ప్రసంగించినా యీ ధర్మ పన్నాలనే వల్లిస్తూ వుంటారు.

చైనా విధానాలను అంగీకరించని వారూ, యితర దేశాలను "విముక్తి చేయడంలోనూ, తన సామ్రాజ్య విస్తరణకృషిలోనూ అడ్డుతగిలేవారూ చైనా ప్రచార నిర్వాహకులదృష్టిలో సామ్రాజ్యవాదులూ, అభివృద్ధివిరోధకులూ, లేదా వారి తొత్తులూ అవుతారు. చైనా టిబెట్‌ను కబళించినప్పుడు, దానిని టిబెట్ ప్రజల "విమోచన"గా చైనా ప్రచారం చేసుకుంది. భారతదేశంపై దాడి జరిపి, అదిఆత్మరక్షణ కృషిఅని ప్రకటించింది. చైనా సైన్యాలు భారత భూభాగములోకి చొచ్చుకువస్తే, భారతసైన్యాలే చైనా భూభాగాన్ని కాజేశాయని ప్రచారం చేసింది. సరిహద్దులలో చైనా పెద్ద యెత్తున సేనలను మోహరిస్తూ వుంటే, భారత దేశం అకారణముగా గొడవ చేస్తోందని ప్రచారం చేస్తోంది. భారత దేశం చైనా పెరుభూతాన్ని యెదుర్కొనేందుకు తన సైనిక పటిమను పెంపొందించుకుంటూ వుంటే, భారత దేశంపై యితర దేశాలపై దురాక్రమణ జరపడానికి ఆయత్తపడుతోందని దుష్ప్రచారం చేస్తోంది.

నాలీలకువలెనే చీనీకమ్యూనిస్టులకు కూడా పత్రికలనూ, రేడియోలనూ, సాహిత్య రంగాన్నీ, సంగీత, నాటక రంగాలనూ తమ గుప్పిటలో వుంచుకుని పెనుభూతంవంటి పెద్ద ప్రచార యంత్రాంగాన్ని ఏర్పరుచుకున్నారు. పుస్తకాలలో తమ సిద్ధాంతాల ప్రచారం చేస్తున్నారు. ప్రతి పుటపయిన లెనిన్, మావ్, తదితర మార్క్సిస్టు దేవతల మూర్తులతో డైరీలు వెలువడుతున్నారు. స్త్రీల వస్త్రాలపైకూడా రాజకీయ నినాదాలుముద్రిస్తున్నారు సినిమాలూ, రంగస్థలాలూ, పాఠశాలలూ, వాచక పుస్తకాలూ మొదలయినవన్నీ చైనా పాలకులు ఉత్తమ ప్రచారసాధనాలు. వీటిలో వినబడేది మావోవాదపొక్కటే. మావో అభిప్రాయాలతో భిన్నించడానికి వీల్లేదు. రేడియోలోగానీ, పత్రికలలోగానీ చైనా పాలక వ్యవస్థ అభిప్రాయాలే వుంటాయి పాలక వ్యవస్థ వారికి తప్ప వారిలో యితర విషయాలకు తావులేదు ఆ వాటి పచ్చి అబద్ధాల పుట్ట.

శ్రీమతి శ్రీరాజ్యం ఎన్.వి.ఎస్. ప్రసాద రావుల అభినందన సభ

(మా. వి.)

హైదరాబాద్, ఆగస్టు 21

రాష్ట్ర సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టరుగాఉన్న శ్రీమతి శ్రీరాజ్యం సిన్హా ఆలిండియా రేడియో న్యూస్ ఎడిటర్ పదవిపై వెళ్తున్నందుకు, రాష్ట్ర విద్యార్థి ఉద్యమ నిర్మాతల్లో ఒకరుగాఉండి రాజకీయాలతో గ్రామీణ వాతావరణంలో విన్నిహిత పరిచయం గల శ్రీ ఎన్.వి.ఎస్. ప్రసాదరావు హైదరాబాద్ రేడియో కేంద్రంలో గ్రామస్థుల కార్యక్రమాల ప్రయోక్తగా నియమించబడినందుకు అభినందిస్తూ నిన్న సాయంత్రం తెలుగుదేశం ప్రెస్‌లో అల్పాహారవిందు ఇరువబడింది.

తెలుగుదేశం పత్రిక యజమాని రాలు శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి అతిథులను ఆహ్వానించారు. సంఘ సంస్కరణకు పూనుకొని విప్లవవీరుడు శ్రీ విజయకుమార్ సిన్హాను వివాహమాడి ఉదాత్తాశయాలను అమలుపరచి చూపిన శ్రీరాజ్యంసిన్హా వంటి స్త్రీలు ఇతోధికంగా ముందుకు వస్తేగాని దేశంవేగంగా ప్రగతి కాంచదని ఆమె పేర్కొన్నారు.

అభినందన సభకు పౌర్వాత్యాయ బ్రహ్మ ప్రేదుగ్గిరాలబలరామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీరాజ్యం, శ్రీ విజయకుమార్ సిన్హాల విప్లవవివాహానికి పౌరోహిత్యం వహించిన వ్యక్తి కూడా ఆయనే.

రాష్ట్రంలోవిద్యార్థి ఉద్యమాలందు యువజనోద్యమాలందు ఫార్వర్డుబ్లాకు ఉద్యమంలో పనిచేసిన కార్యకర్త శ్రీ పి. సుందరరావు, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప

స్వాతంత్ర్య దినోత్సవాలు

అందోలు, పాపన్నపేట

అందోలు తాలూకా పోటకూరు గ్రామసర్పంచ్ శ్రీ కె. వేదాంతాచారి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవము జరిగింది. ఉదయము బాలురు బాలికలు ప్రభాత ఫేరీలు జరిపిరి. పంచాయతీ స్కూలుభవనంపై శ్రీ వేదాంతాచారి జాతీయ పతాకమును ఆవిష్కరించిరి.

పంచాయతీఆఫీసులో సమావేశమై గ్రామప్రజలను ఉద్దేశించి వైనాదురాక్రమణను తరిమికొట్టాలనీ దేశరక్షణ గురించి యువకులు సైన్యములోచేరి దేశమును కాపాడవలయునని ఉపన్యసించిరి.

పాపన్నపేట గ్రామములో ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. హెచ్. రోశయ్య జాతీయ పతాకమును ఉదయము 7 గంటలకు ఆవిష్కరించి, రంగు రంగుల దుస్తులు ధరించుకు బాలురు బాలికలు గ్రామ ముఖ్యవీధులగుండ ప్రభాతఫేరీజరిపిరి. పారిశ్రామిక, పోలీసు, తదితర సంస్థలపై జాతీయపతాకమునుఎగురవేసిరి.

అందోలు తాలూకా కొంపల్లిగ్రామములో స్వాతంత్ర్య దినోత్సవము జరిపిరి. విద్యార్థులు గ్రామప్రజలుకలిసి గాంధీ, నెహ్రూగారలకుజయకారములు కొట్టుచు ప్రభాతఫేరి జరిపిరి. ఉపసర్పంచ్ శ్రీ ఎల్లారెడ్డి జాతీయ పతాకమును ఆవిష్కరించిరి. శ్రీ అర్జున్ రావు ప్రధానోపాధ్యాయులుషేకుయిమాం, శ్రీ లక్ష్మణ్ రావు దేశ్‌పాండే, శ్రీ శంకరయ్యగుప్త సర్పంచ్ శ్రీఎల్. మల్లయ్యలు దేశ ఐక్యత, దేశరక్షణ గురించి ప్రసంగించిరి.

సిద్దిపేట

ఈ పట్టణములో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు అన్ని కార్యాలయములందును, పాఠశాల యందును పతాక వందనములు జరుపబడినవి. మధ్యాహ్నము 2 గంటల నుండి 8 గంటల వరకు ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలలో ఆటల పోటీలు మరియు విచిత్ర వేషధారణ సంగీతము మొదలగు సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి. ప్ర. ఉపాధ్యాయులు శ్రీ శ్రీరాములు అధ్వర్యమున జరిగిన సమావేశములో స్థానిక ఆర్. డి. ఒ. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానముగావించిరి.

న్యూహైస్కూలులో ఆటల పోటీలు మరియు విచిత్ర వేషధారణ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినవి. ఆర్. వెంకటేశ్వర్లు ప్రధాన ఉపాధ్యాయుల అధ్వర్యమున జరిగిన సమావేశములో స్థానిక మెడికల్ ఆఫీసర్ శ్రీ ఉమేశ్ రామచంద్రము ఆయా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిరి.

నేదునూరు

నేదునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవము అతివైభవముగా జరిగినది. ఉదయం త్రివర్ణ పతాకఆవిష్కరణతో ఉత్సవము ప్రారంభమైనది. బాల భటులు, బాల బాలికలు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొనిన ఈ సభ గ్రామ ప్రజలను స్వాతంత్ర్యశిక్షణలో మేల్కొలిపి పంచాయతి కార్యాలయమునకుచేరుకొని "వందేమాతరము" గానించినది. తరువాత "అమరవీరులకు జోహారులర్పిస్తూ, త్యాగమూర్తులకు "జై" నినాదములు చేస్తూ పాఠశాల ఆవరణమునకు చేరుకొనినది అక్కడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. వేంకటాచార్య పతాకావిష్కరణగావించారు. జాతీయ గీతాలపన తరువాత మంగళ వాద్యములు మ్రోగింపబడినవి. ఈ సందర్భమున ఏర్పరచబడిన బహిరంగ సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు శ్రీ కె వెంకటనర్సయ్య శ్రీ నూరొద్దిన్ ఈనాటి జాతీయ సమస్యల గురించి ఉపన్యసించారు. తరువాత శ్రీ భవనాశి సరహారి రాసు కావ్యగానము చేశారు. బాలబాలికలమధ్య జాతీయగేయములు పోటీ జరుపబడినవి. క్రీడలు, వక్తృత్వము మొదలగు పోటీలలో పాల్గొని గెలిచిన విద్యార్థినీవిద్యార్థులకు విద్యాసలహా సంఘాధ్యక్షులు శ్రీ కాసుల మల్లారెడ్డి బహుమానప్రదానము చేశారు. ఉపాధ్యాయులు శ్రీ ఏ. పాపారెడ్డి కృతజ్ఞతలతో ఈ కార్యక్రమము ముగిసినది. తరువాత బాలబాలికలకు తీపి పదార్థములు పంచబడినవి. అతిథులకు తేనీటి విందు జరుపబడినది. యువజన సంఘము మరియు పాఠశాల విద్యార్థుల మధ్య జరిగిన వాలీబాల్ పోటీనిఅతిథులు తిలకించారు.

కల్లేరు

జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పతాకావిష్కరణతో స్వాతంత్ర్యదినోత్సవము మహావైభవంగా జరుపబడినది. ఉదయము బాలబాలికలు గీతాలాపనచేస్తూ గ్రామ వీధులన్నియు తిరిగి పాఠశాలభవనము ముందు చేరుకొనిరి. అప్పుడు శ్రీ హరినాథబాబు ప్రధానోపాధ్యాయులు జాతీయపతాకాన్ని యెగురవేసిరి. ఈ పతాకవందన కార్యక్రమములో అనేకమంది గ్రామ ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు పాల్గొనిరి. పాఠశాల పతాక నిర్వహింపబడిన వివిధ ఆటల పోటీలలో విద్యార్థులు పాల్గొనిరి. రాత్రి సాంస్కృతిక కార్యకలాపములు నిర్వహింపబడినవి. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానముతోనే కార్యక్రమము ముగిసినది.

బుజలాపురం

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున గ్రామస్థుల సహాయ సహకారములచే నిర్మితమైన ప్రాథమిక పాఠశాల నూతన భవనమునకు పంచాయతీ సమితి మోత్కూరు అధ్యక్షులు శ్రీ వి పురుషోత్తమరెడ్డి ప్రారంభోత్సవము చేశారు. పోయ్యిమంది గ్రామ ప్రజలు మృదంగ వాయిద్యములతో శ్రీ వి. పురుషోత్తమరెడ్డిని ఊరేగించిరి. బి.డి.ఒ. మానిక్ జంఢాను ఎగరవేసిరి. సమితి అధ్యక్షులగు శ్రీ వి. పురుషోత్తమరెడ్డికి స్థానిక విద్యాకమిటీ కార్యదర్శి శ్రీ కె. విష్ణుమూర్తి సన్మానపత్రమును సమర్పించిరి. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో పురుషోత్తమరెడ్డి స్వాతంత్ర్యదినము యొక్క విలువను మరియు పాఠశాలలయొక్క ఆవశ్యకతను గుర్తించి వివరముగా తెలియజేసిరి. "దేశ భవిష్యత్తు అంతయు యువకులపై ఆధారపడియున్నది. ఏరు కార్యదీక్ష, సహృదయతగల విద్యావంతుడయిన యువకుని సర్పంచ్‌గా ఎన్నుకొని ఆయన నాయకత్వంలో చురుకుగా పుంజుకోగమిస్తున్నందుకు సంతోషిస్తూ ఈ సంవత్సరం సమితిస్థాయిలో ఉత్తమపంచాయితీగా ఎన్నుకొనబడే అవకాశములున్నవని ప్రస్తుతం దేశంక్లిష్టపరిస్థితిలోనున్న సమయములో ప్రతి గ్రామములోను ఉత్సాహం, కార్యదీక్షగల ప్రజలు వున్న యెడల మనస్వాతంత్ర్యమునకు ఏ మాత్రం అవరోధము కలగకుండా కలకాలం వర్ధిల్లుతుందని నిశ్చయంగా చెప్పవచ్చును...."అని వారు తెలియజేసిరి, తర్వాత బి.డి.ఒ. విద్యావిస్తరణాధికారి,అధికార,అనధికారులు పలువురుప్రసంగించిరి. సి.రాంరెడ్డిసర్పంచ్ వందనసమర్పణముతో సభ ముగిసెను. మధ్యాహ్నం పరిసర మరియు గ్రామ యువకులచే ఆటల పోటీలు జరుపబడెను: రాత్రికి స్థానిక విద్యార్థులు మరియు గ్రామీణులు సాంస్కృతిక కార్యక్రమములు ప్రదర్శించిరి.

రామడుగు

ఉదయము విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభాతఫేరీ ఊరేగింపుతీశారు. ప్ర. ఉ. శ్రీ సుబ్బారావు జాతీయ పతాకావిష్కరణము చేశారు. శ్రీ మధుసూదనాచార్యుల పర్యవేక్షణలో సాహిత్య కార్యక్రమములు నిర్వహింపబడినవి. శ్రీ హనుమంతరావు, శ్రీ శ్రీధర్, శ్రీ ఎస్.రాములు పర్యవేక్షణలో వివిధక్రీడలు నిర్వహింపబడినవి. సాయంత్రము: శ్రీ శ్రీనివాసరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. శ్రీసాంబశివరావు, శ్రీకొండయ్య, శ్రీసుబ్బారావుగార్లు మాట్లాడారు. శ్రీ మధుసూదనాచార్యులు కవితాగానము చేశారు. సాంస్కృతిక కార్యక్రమములో శ్రీకృష్ణారావు, శ్రీ కిషన్ శ్రీ వెంకట కిష్టయ్య పాల్గొన్నారు. బాలురచే విచిత్రవేష ప్రదర్శనము, ఒగ్గుకథాగానము గావింపబడెను. అధ్యక్షులు శ్రీ శ్రీనివాసరావుచే బహుమతి ప్రదానముగావింపబడెను.

నాగవరము

ఉదయం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కలిసి ఊరేగింపు తీసిన తరువాత పాఠశాల భవనము ముందు శ్రీ బి. లక్ష్మారెడ్డి ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకము ఎగురవేసిరి పంచాయతి కార్యాలయంముందు శ్రీ వి. నారాయణ రెడ్డి సర్పంచ్ జండా ఎగురవేసిరి.

మధ్యాహ్నము బాలురచే ఆటల పోటీలు జరిగెను, సాయంత్రము బహిరంగ సభ జరిగెను. నేడు మన దేశము ఎదుర్కొంటున్న సమస్యలు మరియు ప్రజల సహకారము, సర్పంచ సేవాదళము గురించి బి. లక్ష్మారెడ్డి ఉపన్యసించిరి.

శ్రీ వి. రాంచంద్రారెడ్డి, శ్రీ ఎం. లింగయ్య వి. ఎల్. డబ్ల్యు, శ్రీ ఎం. రాంనరసింహ, శ్రీ ఎ. గురువయ్య, శ్రీ మిర్జామహమూద్ అలీ బేగ్‌లు ఉపన్యసించిరి. గెలిచిన వారికి సర్పంచ్ శ్రీ వి. నారాయణ రెడ్డి బహుమతులు పంచిరి.

శ్రీ యం. లక్ష్మీనరసయ్య టీచర్ కృతజ్ఞతలతో సభ ముగిసెను.

కొడుపాక

ఉదయము బడి బాలురతో ప్రభాతఫేరీ ఆరుపుచు గ్రామములోని వాడవాడలు తిరిగారు. 8 గంటలకు పాఠశాల భవనము ముందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. పాండురంగం జాతీయ పతాకమును ఎగుర వేసిరి.

శ్రీ పి. లక్ష్మయ్య, శ్రీఎస్. ఏసు రత్నము మాట్లాడారు.

మైల్వార్

మైల్వార్ చేనేత సంఘ కార్యాలయమునుండి ఉదయము (ప్రభాతఫేరి) ఊరేగింపు బయలుదేరి గ్రామ వీధులను డి తిరుగుతూ స్థానిక ఉన్నత పాఠశాల చేరింది. అక్కడినుండి విద్యార్థులతోసహా బయలుదేరి సంఘ కార్యాలయానికి వచ్చింది. సంఘ కార్యాలయముపై చిలువెరి మానికరావు సంఘ అధ్యక్షులు పతాకాన్ని ఎగుర వేశారు.

అడ్డిక్‌మెట్ మహాత్మ గాంధీ గ్రంథాలయం

అభ్యుదయ యువకసమితి మహాత్మ గాంధీ గ్రంథాలయము మరియు జిల్లా కాంగ్రెసు కమిటీ అడ్డిక్‌మెట్‌లో శ్రీ శంకరయ్య కాంగ్రెసు కమిటీ ప్రసిడెంట్ చే పతాకావిష్కరణ జరిగినది. సమితిఅధ్యక్షుడయిన శ్రీవి. యాదగిరి గ్రంథాలయంపై జాతీయ పతాకము ఎగురవేసిరితరువాతఅడి. అంగద్ కుమార్ అధ్యక్షతన సభ జరిగినది. ఆ సభకు గ్రంథాలయ పాలక వర్గము మరియు పురప్రెద్దలందరుహాజరైనారు. మాస్టర్ జి. ఎల్లయ్య, పి. శేషశాయి మరియు వి. యాదగిరి తదితరులు ఉపన్యసించారు.

తరువాత గ్రంథాలయ మోగ్రాఫరి శ్రీ ఎ. ప్రకాశ్ వందన సమర్పణ చేశారు.

పచ్చాల నర్సోజ్

బేంగల్ పంచాయతీ సమితిలోగల పచ్చాలనర్సోజ్ గ్రామములో పాఠశాల బాలబాలికలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉదయము 7 గంటలకు ప్రభాతఫేరీ చేసిరి. శ్రీ టి. బ్రహ్మయ్య పంచాయతి అధ్యక్షులు గ్రామ పంచాయతీ కార్యాలయము ఆవరణలో త్రివర్ణ జాతీయ పతాకమును ప్రతిష్ఠించిరి, తర్వాత బాలబాలికలకుమిఠాయి పంచిపెట్టిరి. ప్రభుత్వ యూనానీవవాఖానాలో జాతీయ పతాకము ఎగుర వేయబడెను.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీ జి. నర్సారెడ్డి దళపతి జాతీయ పతాకమును ప్రతిష్ఠించిరి. శ్రీ జి. నారాయణరెడ్డి ప.ఉలు స్వాతంత్ర్యమును గురించి ఉపన్యసించిరి. మధ్యాహ్నము బాలబాలికల ఆటల పోటీలు జరిగెను. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి పంచాయతీఅధ్యక్షులు టి.బ్రహ్మయ్య బహుమతులు పంచిపెట్టిరి తర్వాత ప.ఉ.ల అభివందనములతో సభ ముగిసినది.

ఈశ్వరానంద పాఠశాల

మహారాజ్‌గంజ్ ఈశ్వరానంద బాలికా పాఠశాల ఆవరణలో స్వామి శోప్ ఫ్యాక్టరీ ప్రొప్రయిటర్ శ్రీయుత డి.నర్సింహులు అధ్యక్షతలో శేఖర్ సోప్ ఫ్యాక్టరీ ప్రొప్రయిటరు శ్రీ ఎం. నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వీరు పాఠశాలకు 25 ఇత్తడి గ్లాసులు మరియు ఒక ఇత్తడిబెగ్గును పారితోషికంగా నొసంగిరి. తర్వాత శ్రీ శివరాజ్. శ్రీ ఆకెళ్ళ నర్సింహమూర్తి. శ్రీ జగన్నాథ్‌దాసు ఉపన్యసించిరి. కార్యదర్శి శ్రీ ఎస్. కుమారస్వామి కృతజ్ఞతలు తెల్పారు.

శ్రీ శోభకృద్వత్సర షయాధికమాస నిర్ణయ మహాసభ

ఆహ్వాన సంఘ కార్యవర్గ సమావేశము

హైదరాబాద్, ఆగస్టు 21

శ్రీ శోభకృద్వత్సర షయాధిక మాస నిర్ణయ మహాసభ కార్యదర్శి శ్రీ అ. వీరభద్రశర్మ ఇట్లు వ్రాస్తున్నారు: 18-8-1963 న జరిగిన సాయంత్రం 5 ఘంటలకు వైశ్య భవనము ఫీలుఖానాయందు సమావేశము జరిగి ఈ క్రింది నిర్ణయములు ఏకగ్రీవముగా చేయబడినవి.

ఈ మహాసభ 4-9-1963 వ తేదీ నుండి 8-9-1963 వరకుఅవగాహారధ్వజ పాడ్యమి ప్రభృతి పంచమీ పర్యంతం ఫీలుఖానా వైశ్య భవనమందే జరుపుట.

మహాసభకు అవ్యయించబడుపడితులగు పంచాంగ కర్తలకు మత్రయాచార్య పీఠములకును మరియుసాంగవేదాధ్యయనపాఠశాల వారణాశి, వేదశాస్త్రోత్తేజక సభ పూనా, మరియు ఆంధ్ర ప్రదేశ్ "వేధశాల" (అబ్‌జర్వేటరీ) అధికారులకు తమ తమ పండితులను 3-9-1963 వరకు మహాసభలో పాల్గొని వారివారి వాదములను చర్చించుటకై ఆహ్వానించుట.

అయిదు దినములు జరుపబడు మహాసభల సమాప్తియందు అర్హులైనపండితోత్తములను ఉచితరీతినిసత్కరించుట.

ఈ క్రిందివారలను కార్య నిర్వహణకు 9-8-1963 న నియమించుట జరిగి కార్యనిర్వహణజరుపబడుచున్నది.

అధ్యక్షులు: శ్రీ యస్. విశ్వనాథ శాస్త్రి,ఉపాధ్యక్షులు:శ్రీయుతులు వి. టి. వి. రామానుజస్వామి,ప్రద్యుమ్నాచార్య సము, దాల చంద్రయ్య, కొక్కొండ పరమయ్య, ప బ్రాశంకరయ్య. ప్రధాన కార్యదర్శి: శ్రీ వి. రాఘవశాస్త్రి, కార్యదర్శి: శ్రీ ప.వీరభద్రశర్మ సం॥ కార్యదర్శులు: శ్రీయుతులు:రాజారాంశాస్త్రి, అల్వాసత్యనారాయణరావు అడ్వొకేటు, యమ్. వి. సుబ్బారావు ఆడిటరు, కోశాధికారి శ్రీ సుబ్బా కాశీనాథం, మరియు 13 గురు సభ్యులతో సమితి యేర్పాటైనది.

నల్లగుట్ట ఉన్నత పాఠశాల ఎన్నికలు

సికింద్రాబాదు, ఆగస్టు 21

నల్లగుట్ట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘపు ఎన్నికలు జరిగినవి. ఈ క్రింది వారు ఆయాపదవులకు యెన్నుకొనబడినారు.

అధ్యక్షుడు ఎం. ఖాజామొయినొద్దీన్, కార్యదర్శి టి. వి. గోపాల్. తరగతి ప్రతినిధులు కె. అంజయ్య, ఎ. కాశప్ప, ఎం. విష్ణు, రాంచందర్, పి. శంకరయ్య, ప్రసాద్.

6వ సంయుక్త వారం

శ్రీ వేంకటరామా ఫిల్మ్స్ వారి:

విష్ణుమాయ

నేడు మాత్రమే

ప్యాలెస్-హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

అలంకార్-సికింద్రాబాద్

ఆటలు: 3-15, 9-30

—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి

పద్మశ్రీ వారి

శ్రీవేంకటేశ్వరమహాత్మ్యం (బాలాజీ)

ఎత్తిపట్టిన: పి. పుల్లయ్య ...ఈస్టిండియా కథలు!

(కొత్త ప్రింటు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వరలక్ష్మి, శాంతకుమారి, గుమ్మడి, రమణారెడ్డి.

అంజలి-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-15, 9-30

21 వ వారం

బసంత్ హైదరాబాద్ సెలక్ట్ బోలారం

లలితా కలా చిత్ర ఫిల్మ్స్ వారి

లవకుశ

కలర్ చిత్రం

దర్శకత్వం ఎస్. శోభన్

ఎన్. శేషగిరి రెడ్డి: పి. పుల్లయ్య: సి. యస్. రావు

ప్రతి రోజు 3 ఆటలు

2 గం. 6 గం. 9.45 గం

అంజలి

నేడు, రేపు, శని, ఆదివారములు

ఉ॥ 10-00 గం॥

ప్రత్యేక ఆటలు

వీరకంకణం

(కొత్త ప్రింటు) (తెలుగు)

తా. ఎన్. టి. రామారావు. జమున, రేలంగి, కృష్ణకుమారి, గిరిజ, గుమ్మడి, జగ్గయ్య.

4వ సంయుక్త వారం

మద్రాస్ సినీ లేబొరేటరీ వారి:

నరాంతకుడు (తెలుగు)

దర్శకత్వం: రామన్న.

తా: ఇ. వి సరోజ, కుసలకుమారి, యమ్. ఆర్. రాధ, మహాలింగం.

కమల్-హైదరాబాద్ ఆటలు: 6-00, 9-30.

రాజేశ్వర్-సికింద్రాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.

—ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

4వ సంయుక్త వారం

కౌసల్య ప్రొడక్షన్స్:

మంచి రోజులు వస్తాయి

తా: జమున, జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి.

సాగర్-హైదరాబాద్ ఆటలు: 2-45, 6-00, 9-30.

ప్యారడైజ్-సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30

2వ వారం లక్ష్మి-వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

వసంత్ జోగ్లేకర్స్:

ఆజ్ బాద్ కల్

తా॥ అశోక్‌కుమార్, సునీల్‌దత్, నందా, తనూజా, సుదేశ్‌కుమార్, ఆగా, ధుమల్.

దిల్షాద్-హైదరాబాద్ ఆటలు: 3-15, సా॥ 6-30, రాత్రి 9-30.

మినర్వా-సికింద్రాబాద్

—దిల్షాద్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

సరస్వతీ పిక్చర్స్:

రాణీ సంయుక్త

దర్శకత్వం:- యోగానందం.

తా॥ యం. జి. ఆర్. పద్మిని, రాగిణి, నంబియార్.

రాహత్ ముషీరాబాద్

రీగల్ ఖైరతాబాద్

ఆటలు: 6-15 మరియు 9-30 గం॥

తదుపరి మార్పు: కమల్- హైదరాబాద్.

—ఉషా ఫిల్మ్స్ విడుదల.

6వ సంయుక్త వారం

ఉత్తమ చిత్రాల వారి:

బిన్ బాదల్ బర్సాత్

తా: ఆశాపరేఖ్, బిశ్వజిత్, నిషి, దేవకిషన్, మహమూద్.

జమ్‌ఖుద్ మహల్ (పూర్తి ఏ కండిషన్డు థియేటర్) హైదరాబాద్ ఆటలు: 3-30, 6-30, 9-30.

మనోహర్ సికింద్రాబాద్ ఆఖరిరోజు ఆటలు: 6-30, 9-30.

మరియు హబీబ్ - నాందేడ్.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.



హైదరాబాద్-ఎ

శుక్రవారం ఆగస్టు 23

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని: శ్రీ గణేశ సుప్రభాతం 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా 7-15 విరామసంగీతం, 7-20 గాంధీ మార్గము 7-30 ఐశ్వర్యశ్రీ 7-45 బాలకృష్ణరావు తుల్సీ: ఖయాల్ 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు; బృందగానము శారదా శ్రీనివాసన్. బృందం 8-30 ఎస్.ఎస్. శ్రీనివాసన్: వేణువు,9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (విజయవాడ నుంచి కేంద్రం), 1-00 వనితావాణి (విజయవాడ నుండి కేంద్రం),' 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము 6-20 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 గాంధీపథ్ (ఉర్దూ), 7-45 కర్ణాటక సంగీతకచేరీ (మద్రాసునుండి కేంద్రం), 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 విదిధిర్ణయము నాటిక రచన: ఐ.ఎల్. ఎన్. శాస్త్రి 9-45 బాలకృష్ణరావు తుల్సీ: ఖయాల్, మాళవికాకానన్, ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన,

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలో సై)

మ॥ 2-00 వాతావరణసూచన ఐ.శ్వరనేశ్వర్ 8, 12-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 6-20 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకం రచన:సత్య శంకరమంచి 7-45 హైదరాబాదు ఎవలె, 9-15 ఇండియా-చైనా భూతము, 9-25 విరామ సంగీతం, 9-45 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, 10-35 వాతావరణసూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: (హైదరాబాద్ నుండికేంద్రం) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషము, 7-20 గాంధీమార్గము 7-30 కీర్తన మాల: వినాయకస్తుతి 8-00 ఆం-వా, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, సిద్ధి వినాయక నాటిక 1-00 వనితావాణి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సాంకేతిక సంస్థలలో విద్యార్థుల ప్రవేశం

ఒక్కశాతం మేరకైనా ఫిర్యాదులు రాలేదని మంత్రి కబీర్ వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్టు 21

1963లోసాంకేతిక సంస్థలలోప్రవేశము కలిగించడంలో అభ్యర్థుల ఎన్నికకు సంబంధించి చెప్పుకోదగ్గవారులు వచ్చాయన్న విషయాన్ని రాజ్యసభలో నేడు సాంస్కృతికపరిశోధనశాఖా మంత్రి శ్రీ హుమాయున్ కబీర్ తోసిపుచ్చారు. 20 వేల దరఖాస్తుదారులలో 13 వేలమంది పరీక్షకు కూర్చున్నారు. 2807 మందిని ఇంటర్వ్యూకు పిలువడం, వారిలో చివరికి 1547 మంది అభ్యర్థులను ఎన్నుకోవడము జరిగింది. ఒక్క శాతం మేరకైనా ఫిర్యాదులు రాలేదని ఆయన అన్నారు. ఈసంస్థలలో ఇంకాఎక్కువమంది విద్యార్థులకు ప్రవేశం ఇవ్వడాన్ని ఆయన తోసిపుచ్చారు.

ప్రా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామీణ రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి (హైదరాబాదు నుండి కేంద్రం), 7-45 సంగీతకచేరి (మద్రాసునుండి కేంద్రం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఇండియా-చైనాభూతం, 9-25 స్వరలహరి: వాద్య సంగీతం, 9-30 నాటిక (హైదరాబాద్ నుండి కేంద్రం,), 9-45 విజయలక్ష్మి 10-30 ఆంగ్లము నవార్తలు,10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

తేది: 16-8-63

దిగువ నుదాహరించిన పనులకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రిజిష్టరయివున్న కంట్రాక్టర్లనుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు కమిషనర్‌కు అడ్రసుచేస్తూ దిగువ సూచకం చేసిన వారి కార్యాలయమునకు 26-8-1963 సా॥ 3-0 గం॥ లోపు అందజేయవలెను. అట్టి వాటిని అదేరోజు సా॥ 4-30 గం॥ తెరువబడును.

టెండర్లు పరిశుభ్రంగా అర్థమయ్యేటట్లు వ్రాయవలెను. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమీషనల్ బాధ్యత వహించరు. టెండర్ షెడ్యూళ్ళు మున్సిపల్ కార్పొరేషన్ ట్రెజరీనుండి పొందవచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	అంచనా మొత్తం	ధరావతు మొత్తం 2 1/2 %	పూర్తి చేయవలసిన గడువు
		రు:	రు.	
1.	దూద్‌బౌలి నియోజకవర్గంలో సి.సి. రోడ్ విస్తరణ.	23,620/-	590/-	4 నెలలు
2.	బారాగల్లీ నుండి పురానాపూల్ వరకు రోడ్డు వెడల్పు చేయుట.	19,500/-	488/-	3 ,,
3.	పాలీబండ క్రాసింగ్ సమీపము నుండి అలియాబాద్ గేటువైపు, క్లాక్‌టవర్ వరకు బెరమ్స్ ఏర్పాటు.	15,000/-	375/-	3 ,,
4.	యాకుత్‌పురా కుర్మాగూడలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఎచ్. నెం. 17-2-40 నుండి 324 ద్వారా త్రిగాడి ఎచ్. నెం. 17-2-425 నుండి 318 వరకు సి. సి. రోడ్ నిర్మాణం.	13,180/-	330/-	3 ,,
5.	చౌరాహా జిన్సీ అబుషాటాకియావద్ద సి సి రోడ్ నిర్మాణం.	11,780/-	295/-	3 ,,
6.	కోల్సావాడికి పోయేవైపు ఉదయభాను గుడి వద్ద సి సి రోడ్, నిర్మాణం.	11,700/-	293/-	3 ,,
7.	బాలాగంజ్‌లో రామ్‌చందర్‌యాన్ గుడి గేటు సమీపమున, గౌలిపూర బయటిప్రాంతం నుండి సి సి బెరమ్స్ ఏర్పాటు,	10,000/-	250/-	3 ,,
8.	జంగంమెట్ నియోజకవర్గంలో రాజమ్మ బౌలికి పోయేవైపు, పూల్‌బాగ్ నుండి సి సి రోడ్ నిర్మాణం.	13,000/-	325/-	3 ,,
9.	జంగంపేటలో అలియాబాద్ మార్కెట్‌వైపు పోయు ఉస్కూల్, హెచ్. నెం: 12-4-213 నుండి సి సి రోడ్ నిర్మాణం.	11,500/-	282/-	3 ,,
10.	జంగంమెట్ నియోజకవర్గంలో ఛత్రినాకా వైపు పోయే, బాబక్క దేవల్‌కు హెచ్. నెం: 18-3-30 నుండి సి సి రోడ్, నిర్మాణం.	10,000/-	250/-	3 ,,
11.	పాతమలక్‌పేట క్రాసింగ్ నుండి మున్సిపల్ మార్కెట్‌వైపు, పోయేరోడ్డుకు సి సి బెరమ్స్ వేయుట.	10 000/-	250/-	3 ,,
12.	చాదర్‌ఘాట్ వైపు పోయే అజ్‌ఖాన ట్రాఫిక్ ఐల్యాండ్, నుండి ఆల్వాబర్తక్ చాదర్‌ఘాట్ రోడ్డుకు సి సి బెరమ్స్ వేయుట.	10,000/-	250/-	3 ,,
13.	న్యూ బ్రిడ్జి ఢిల్లీ బజార్‌వైపు పోయే రోడుకు దివాన్‌దేవిడి, క్రాస్ నుండి సి సి బెరమ్స్ వేయుట.	8,100/-	203/-	2 ,,
14.	జంగంమెట్ లో జంగంమెట్ బస్తీకిపోయే వైపు సిద్దిపాషా దర్గా నుండి సి. సి. రోడ్ నిర్మాణం.	7,500/-	288/-	2 ,,
15.	బేగంబజార్ పోస్టాఫీసుకు పోయేవైపు ఖజాంచి బాడానుండి సి. సి. రోడ్ నిర్మాణం.	7,300/-	283/-	2 ,,
16.	చుడిబజార్‌లో హెచ్. నెం. 14-9-483, 462 461, 417, 469, 466, 442 లోని సందులలో షాబాద్ రాయి పరచుట.	5,550/-	139/-	2 ,,
17.	చాంద్రాయణగుట్ట మొదటి గేటునుండి కేశవ్‌గిరి పోలీసు స్టేషన్ వరకు సి. సి. బెరమ్స్ వేయుట.	5,000/-	125/-	2 ,,
18.	చుడిబజార్ హెచ్. నెం. 14-9-206, 207. 192, 315, 300, 1071 లోని సందులకు షాబాద్ రాయి పరచుట,	6,900/-	123/-	2 ,,
19.	చుడిబజార్ హెచ్. నెం. 14-9-884, 889, 885, 917, 922 సందులలో షాబాద్ రాయి పరచుట.	4,950/-	124/-	2 ,,
20.	ఫీల్‌ఖానా బ్రాహ్మణవాడిలో సి. సి. రోడ్ నిర్మాణం.	4,350/-	109/-	2 ,,
21.	గొల్లఖిల్కివద్ద సి. సి. రోడ్ విస్తరణ.	4,200/-	105/-	2

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం:

తేది: 21-8-68

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశమును బారుష్టర్ ఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 30-8-1968 శుక్రవారం సా॥ 3-0 గం॥ జరిపి దిగువ వ్యవహారముల చర్చించబడును.

1. 1968 జూలై 30 తేది, 1968 ఆగస్టు 8, 13, 19 తేదీ సభాచర్యల ధ్రువీకరణ.
2. ప్రశ్నలు.
3. మేయర్ ఎన్నిక గురించి, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శి నోటు.
4. డిప్యూటీ మేయర్ ఎన్నిక గురించి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శి నోటు.
5. కార్పొరేషన్ ప్రాతినిధ్యపు ఫండ్స్ నుండి హైద్రాబాద్ క్యారం అసోసియేషన్ కు రు 500/- హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మంజూరి గురించి-శ్రీదేవేంద్రపురి గోస్వామి కౌన్సిలర్-ప్రతికూలం-ప్రభుత్వ ఉత్తర్వుల గురించి కమిషనర్ నోటు.
6. స్టాండింగ్ కమిటీ తీర్మానం: ఖైరతాబాద్‌లోని స్థలం అమ్మకమునకు శ్రీ బాలయ్య, లక్ష్మయ్యల దరఖాస్తులు.
7. డబీర్‌పూరా రైల్వేగేటు క్రింద అండర్ గ్రౌండ్ రోడ్ నిర్మాణం గురించి శ్రీ సుల్తాన్ సాలావుద్దీన్ వాజైసి కౌన్సిలర్ ప్రతిపాదన.
8. స్టాండింగ్ కమిటీ తీర్మానం: సికింద్రాబాద్, న్యూబోయ్‌గూడ, మారుతీ వీధి నెం. 4122. శ్రీ జి. బాబూరావుకు స్థలం కౌలు గురించి.
9. స్టాండింగ్ కమిటీ తీర్మానం: మాజీ జాగీర్దార్లనుండి నిల్వచున్న బాకీల వసూలుకై 3 మనుషులకొరకు ప్రత్యేక స్టాఫ్ నియామకం-మంజూరీ కోరుట.
10. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ అకౌంట్స్, సూపరింటెండెంట్ శ్రీ పి. రామ్‌చందర్‌రావు రిటైరయినందువల్ల ఏర్పడినఖాళీలో అఫిషియేటింగ్ ఏర్పాటు.
11. స్టాండింగ్ కమిటీ తీర్మానం: టైపోగ్రాఫర్ల నియామకంవరకు సర్వసభ్య సమావేశపు ధ్రువీకరణ తీసుకొనేవారికి ప్రతిఫలం చెల్లించుట.
12. స్టాండింగ్ కమిటీ తీర్మానం: మున్సిపల్ పన్నులు, ఆస్తులపై తిరిగి అసెస్‌మెంటుకు ఆస్తిపన్ను-అదనపు స్టాఫ్ నియామకం.
13. స్టాండింగ్ కమిటీ తీర్మానం: మేయర్స్ వరద నివారణ సంఘం, మేనేజింగ్ కమిటీ తీర్మానంకొరకు గౌరవనీయ మేయర్ నుండి జాబు.
14. స్టాండింగ్ కమిటీ తీర్మానం: ఆస్పాల్టురోడ్డు వేయుటకు మిషనరీ కొనుట మరియు స్టాఫ్ నియామకం.
15. స్టాండింగ్ కమిటీ తీర్మానం: కార్వాన్ సాహులో మున్సిపల్ స్థలం కేటాయింపుకు రమేష్‌ప్రసాద్ తన తండ్రి శ్రీ కిషన్‌ప్రసాద్ ద్వారా పంపిన దరఖాస్తు.
16. స్టాండింగ్ కమిటీ తీర్మానం: సికింద్రాబాద్ గొల్లగూడలో ఇంటి నెం: 7377 మరియు 7378 విస్తరణలో స్థలం కౌలు.
17. స్టాండింగ్ కమిటీ తీర్మానం: శ్రీ బి. మల్లేశంకు పాఇనాయత్‌గంజ్‌లో ఇంటి నెం: 14-4-211 వెనుకవైపుగల మున్సిపల్ స్థలం కేటాయింపు.
18. స్టాండింగ్ కమిటీ తీర్మానం: చౌకధర ఆస్పత్రుల తెరచుట సందర్భంలో స్టాండింగ్ కమిటీ మరియు హెల్తు కమిటీ సంయుక్త తనిఖీ.
19. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మరియు సికింద్రాబాద్ డివిజన్‌లో ఒకే రేటు తప్పనిసరి డైనేజిపన్ను వసూలు, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పన్నులు.
20. లా అండ్ లేబర్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్ రద్దు అగ్రిమెంటుకోరుట 'మధ్యవర్తి నియామకం.
21. హెల్తు కమిటీ తీర్మానం: మున్సిపల్ కార్పొరేషన్ ప్రజారోగ్యం గౌలిగూడ బస్ డిపోవద్ద స్మశానభూమి మూసివేయుటకు శ్రీ ఎమ్. ఈశ్వరయ్య ప్రతిపాదన ఉద్దేశ్యం.
22. లా అండ్ లేబర్ కమిటీ తీర్మానం: అంగీకరించిన ప్రకారం హైద్రాబాద్ మున్సిపల్ చట్టం 55 లో మార్పుల గురించి శ్రీ నరసింహం ఐ. ఎ. ఎస్. సిఫారసులు.
23. వర్క్స్ కమిటీ తీర్మానం: సుల్తాన్‌బజార్ క్లాక్‌టవర్ చౌరస్తానుండి కాచిగూడ చౌరస్తా వరకు (బడిచావిడి పోలీస్ స్టేషన్ ఎదుట) రోడ్డుకు వీరసావర్కార్‌రోడ్ గా తిరిగి పేరు పెట్టుటకు శ్రీ బి. ఎస్. దేశ్‌పాండే దరఖాస్తు.
24. లా అండ్ లేబర్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిటీలు, తోటి కార్పొరేషన్ వివిధ కమిటీల గురించిన వివరములు మరియు వాటి అధికారముల సేకరించుట.
25. లైసెన్సు మార్కెట్లు, చౌకధరల షాపుల కమిటీల తీర్మానం: జైల్ వీధి నెం. 5 మున్సిపల్ గోదాములో కారప్పొడి గిర్నీ నడుపుటకు శ్రీ మల్లయ్యకు లైసెన్సు మంజూరీ.
26. అజిత్‌సింగ్ ఐ. ఎ. ఎస్. (శ్రీ) - లోకనాథం, - ఐ. ఎ. ఎస్. (శ్రీ) నియామకం గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.
27. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌పై శ్రీ నరసింహం, ఐ. ఎ. ఎస్. రిపోర్టు గురించి.
28. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చౌకధరల షాపుల ఎస్టాబ్లిష్‌మెంట్ శ్రీ లలిత్ రాంప్రసాద్ అసిస్టెంట్ ఆక్ట్రాయ్ సూపరింటెండెంట్ ను చౌకధరల షాపులశాఖనుండి ఆక్ట్రాయ్ సెక్షన్‌కుమార్చుట మరియు చౌకధరల షాపులశాఖ సూపరింటెండెంట్ లైసెన్సుశాఖ ఇన్‌ఛార్జి శ్రీ నారాయణ్ దాస్‌గౌడ్‌ను పెట్టుట-తరువాత అదనపు ప్రతిఫలం కోరుట.
29. హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ నుండి (4) ప్రతినిధులను స్థానిక స్వయం ప్రభుత్వ అఖిల భారత ఇన్‌స్టిట్యూట్ ఎన్నిక గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.
30. కమిషనర్ మరియు ప్రభుత్వంమధ్య ఉత్తరప్రత్యుత్తరములు మేయర్ ద్వారా వెళ్ళవలెనని మున్సిపల్ కమిషనర్ నోటు.
31. మురుగు శుభ్రపరుచుట - ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం మరియు ప్రభుత్వం పరిశీలనల గురించి మున్సిపల్ కమీషనర్ నోటు.
32. ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘ రిపోర్టు కాపీల పంపుటకు మున్సిపల్ కమిషనర్ నోటు.
33. వరకట్నాల బిల్లు ప్రవేశమునకు ప్రభుత్వాన్ని కోరుటకు శ్రీ మహమ్మదు అహమదు మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
34. నగరంలో విద్యుత్, మంచినీటి సప్లయి యొక్క కొరత ఏర్పాటు గురించి శ్రీ జగ్‌జీవన్ ప్రసాద్ వైశ్వాల్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
35. ప్రతి మున్సిపల్ నియోజకవర్గంలో కన్సూమర్ కోఆపరేటివ్ స్టోర్సుల తెరచుటకు మరియు మున్సిపల్ చౌకధరల ధాన్యపు షాపుల తగ్గింపు గురించి ఉత్తరువు రద్దుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుటకు శ్రీ అహందర్ అలీ అఫ్‌సార్, కౌన్సిలర్ ప్రతిపాదన.
36. డబీర్‌పురాగేటు నుండి రైలుస్టేషన్ వరకు తరువాత రోడ్డుకు లేట్ అహమ్మదుపాషా పేరుపెట్టుటకు శ్రీ మహమ్మదు అహమదు కౌన్సిలర్ ప్రతిపాదన.
37. కార్పొరేషన్ సర్వసభ్య తీర్మానాలు, ప్రవేశ పెట్టినవి, ప్రవేశపెట్టని వాటి జాబితా సప్లయి గురించి శ్రీ మహమ్మదు అహమదు కౌన్సిలర్ ప్రతిపాదన.
38. సహాయంకొరకు రాజకీయ బాధితులకు మరో అవకాశం యిచ్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్నికోరుటకై శ్రీ కె.వి. పండరినాథ్ కౌన్సిలర్ తీర్మానం.
39. రామ్‌కోట్ చౌరస్తాకు వెళ్ళే నజీబ్‌బాగ్‌రోడ్‌పై సిసిరోడ్ నిర్మాణం గురించి శ్రీ కె.వి. పండరినాథ్ ప్రతిపాదన.
40. ఆర్. టి. సి. బస్‌ఛార్జీల హెచ్చింపు ప్రతిపాదన గురించి శ్రీ సయ్యదు సిరాజుద్దీన్ కౌన్సిలర్ ప్రతిపాదన.
41. ప్రభుత్వంచే నిర్ణయించబడిన ధరలపైన ఆహారధాన్యములు, చక్కెర సప్లయికి ఏర్పాటు చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్నికోరుటకై శ్రీ సయ్యదు సిరాజుద్దీన్ కౌన్సిలర్ ప్రతిపాదన.
42. మున్సిపల్ కార్పొరేషన్‌చే వాటర్‌వర్క్సు తీసుకొనుటపైన అభ్యంతరము గురించి శ్రీ సయ్యదు సిరాజుద్దీన్ కౌన్సిలర్ ప్రతిపాదన.
43. ఎవరయిన ప్రస్తుతపు కౌన్సిలర్ లేక మాజీ మేయర్ లేక చైర్మన్ మృతిపట్ల రాబోవు సమావేశం గురించి శ్రీ దేవేంద్రపురి గోస్వామి కౌన్సిలర్ ప్రతిపాదన.
44. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌నుండి సహాయానికై మంజూరి కొరకు ఏ సంస్థఅయిన లేక అసోసియేషన్ దరఖాస్తు కొరకు తప్పనిసరి రిజిస్ట్రేషన్ గురించి శ్రీ దేవేంద్రపురి గోస్వామి, కౌన్సిలర్ ప్రతిపాదన.
45. వార్షిక పరిపాలన రిపోర్టు ప్రవేశపెట్టక పోవుట గురించి శ్రీ దేవేంద్రపురి గోస్వామి కౌన్సిలర్ ప్రతిపాదన.
46. స్టాండింగ్ కమిటీ తీర్మానం: ఎస్టాబ్లిష్‌మెంట్-సెంట్రల్ స్టేషనరీశాఖ సూపరింటెండెంట్ పదవి ఏర్పాటు గురించి.
47. స్టాండింగ్ కమిటీ తీర్మానం: సికింద్రాబాద్ డివిజన్ జనరల్ ప్రాంచికి యు. డి. సి. టైపిస్టు పదవి ఏర్పాటు, టైపిస్టు లేనందున అదనపు పనికి ఎల్. డి. సి. కి అదనపు ప్రతిఫలం చెల్లించుట
48. స్టాండింగ్ కమిటీ తీర్మానం: మహిళా ఉద్యోగ పథకం క్రింద నడుపుచున్న క్యాంటిన్‌కు లైసెన్సు రుసుము.
49. స్టాండింగ్ కమిటీ తీర్మానం: వారణాసిలో శ్రీరామతారక ఆంధ్రాశ్రమము నిర్మాణానికి రు. 5000/- విరాళం.
50. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్టాబ్లిష్‌మెంట్-ఆరోగ్య- వెటరినరీ అసిస్టెంట్ల పదవుల ఏర్పాటు మంజూరీ కోరుట.
51. స్టాండింగ్ కమిటీ తీర్మానం: మలక్‌పేట మున్సిపల్ డ్రాకులవద్ద వున్న మున్సిపల్ స్థలం అమ్మకం గురించి కమిటీ సెక్షన్, జూనియర్ సూపరింటెండెంట్ శ్రీ వెంకట కృష్ణారావు దరఖాస్తు.
52. స్టాండింగ్ కమిటీ తీర్మానం: గుల్లగుట్టలో మక్కాన్‌మియా అని పిలువబడే మీర్జామొహియుద్దీన్ యొక్క పట్టాభూమి ప్రతిఫలం చెల్లించిపొంది అట్టి దానిలో డంపింగ్ లెట్రిన్ నిర్మించుట.
53. స్టాండింగ్ కమిటీ తీర్మానం: కార్యదర్శి యొక్క శాఖకు ఉద్దూ స్టెనో గురించి.
54. స్టాండింగ్ కమిటీ తీర్మానం: ఎస్టాబ్లిష్‌మెంట్ I & II శాఖ మరో 6 మాసముల కాలమునకు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం పైన H. H. మరియు M. A. శాఖ సూపరింటెండెంట్ శ్రీ ఇ. ఉస్మాన్ సయీదు కొనసాగింపు.
55. స్టాండింగ్ కమిటీ తీర్మానం: సికింద్రాబాదు, ముషీరాబాదు, జమిస్తాన్‌పూర్‌లో స్థలం కేటాయింపు.
56. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాదు డైరీఫీడ్ పథకం అభివృద్ధి పనులు-పంచవర్ష ప్రణాళికక్రింద తీసుకొన్న అప్పు.
57. లైసెన్సు మార్కెట్లు, చౌకధరల షాపుల కమిటీ తీర్మానం: 18-3-68 తేది కమిటీ తనిఖీ నోటు గురించి సమ్మతించిన రిపోర్టు.
58. ఇంటిగ్రేషన్, అడ్మినిస్ట్రేషన్ కమిటీ తీర్మానం: అడ్మినిస్ట్రేషన్ కమిటీతో సహకరించని అధికార్ల గురించి.
59. దేవిడి సూర్యాయార్‌జంగ్ నుండి రెయిన్‌బజార్ మార్కెట్ వరకు సిసిరోడ్ నిర్మాణం గురించి శ్రీ మహమ్మదు అహమదు కౌన్సిలర్ ప్రతిపాదన.
60. ఎడ్యుకేషన్, పబ్లిసిటీ కమిటీ తీర్మానం: ఇప్పుడు వున్న టి. 3 వర్గములకు అదనముగా ప్రత్యేక తరగతి వైద్యశాలలు, రీడింగ్ రూముల ఏర్పాటు.

కార్యదర్శి.

Edited Printed published by N Narotham Reddy M A. for the Golkonda publicaiions Ltd at Golkonda printing press Hyderabad A. p

తూర్పు పాకిస్తాన్ నుండి పాకిస్తానీల ప్రవేశం

పాకిస్తాన్‌తో భారత ప్రభుత్వం చర్చింపగలదని హోంమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 21

అస్సాం, త్రిపురా పశ్చిమబెంగాల్ లలోకి పాకిస్థానీలు అక్రమంగా ప్రవేశిస్తుండటాన్ని పాకిస్థాన్ ప్రభుత్వంతో భారతప్రభుత్వం చర్చించగలదనినిన్న హోం మంత్రాంగానికి సంబంధించిన పార్లమెంటు సభ్యులసలహాసంఘసమావేశంలో నిన్న కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దర్ శాస్త్రి తెలిపారు.

తూర్పుపాకిస్థాన్ నుండి ఈ రాష్ట్రాలకు పాకిస్థానీ ముస్లింలు మాత్రమే కాక హిందువులు అధికసంఖ్యలో వలస వస్తున్నారని త్రిపురా లాంటి చిన్న రాష్ట్రానికి 80 వేల మంది హిందువులు వచ్చారని ఈ అన్ని అంశాలు పాకిస్థాన్ ప్రభుత్వంతో చర్చింపబడుతాయని హోంమంత్రి వివరించారు.

పాకిస్థానీల దొంగచాటు ప్రవేశం వల్ల ఈ రాష్ట్రాల భద్రతకు ముప్పు యేర్పడుతున్నదని ప్రభుత్వము ఈ సమస్యను తీవ్రంగా యెదుర్కొనగలదని విదేశీయులు అక్రమంగా భారత భూభాగంపై ఉండటానికి వీలు లేదని హోంమంత్రి ఈ సమావేశంలో తెలిపారట.

సంగారెడ్డిలో చక్కెర కొరత

(గోలకొండపత్రిక ప్రతినిధి)

సంగారెడ్డి, ఆగస్టు21

మామూలుమనుషులనుండి సంగారెడ్డిలో పంచదార పంపకం చాలా అధ్వానముగా ఉన్నది. సంగారెడ్డి మెదకు జిల్లాకు ముఖ్య పట్టణము. జిల్లా ఆఫీసులు యావత్తు యిచ్చట వెలసియున్నవి. దీని జనసంఖ్య పదివేలకు మించి వుంటుంది, ఇక్కడ కేవలం చాయిహోటళ్ళు ముప్పయికి మించి వున్నవి. భోజన హోటళ్ళు చాయి ఫలహారముతోసహా పదివరకుండును. మిఠాయి దుకాణములు కూడా చాలా వున్నవి.

ప్రతి కుటుంబమునకు కనీసం నెలకు ఇయిదుకిలోల చొప్పున పంచదార పంపిణీ చేయవలయును. ఈ పట్టణ పురపాలక సంఘమువారికి పంచదార సరఫరాకార్డులు ఇమ్మని ప్రభుత్వం వారు ఉత్తరవు జారీచేసినప్పటికీ ఒకరికి పై ఒకరు అవిశ్వాసతీర్మానములు పెట్టుకొనుట, కోర్టులో ఒకరిని యింకొక పార్టీ కొట్టినదనే దావాలలో తిరుగుటకే సరిపోవుచున్నందున ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు.

లేఖావళి

అల్లాదుర్గంలో బోధన్ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలి

ఆర్యా!

ఇంతకుముందుగా హైద్రాబాదునుండి 12 గంటలకు బయలుదేరిన జాన్ సాగర్ వెళ్ళేబస్సు అల్లాదుర్గంలో ఆగుచుండెను, నిజాంసాగర్ శంకరంపేట పోవు ప్రయాణికులకు సులభముగా నుండెను. ఇప్పుడు దానికి బదులు మదునూర్-బోధన్ ఎక్స్‌ప్రెస్ బస్సులు వేసినందుకు ప్రయాణికులు ఉదయము 9 గంటలనుండి రాత్రి 8 గంటలవరకు నేచియుండవలసి వచ్చినది. అల్లాదుర్గంలో క్లాత్ సమితి కార్యాలయమునకు వచ్చిపోవు వారికి ఇబ్బందిగాయున్నది కాబట్టి ఆర్.టి.సివారు. పై ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపిచే ఏర్పాట్లుచేసి ప్రయాణికుల ఇబ్బందులు, తొలగించగలరని కోరుచున్నాము.

ఇట్లు

పి. షేక్ హుసేన్

అల్లాదుర్గం

సి.పి.డబ్ల్యు.డి., మద్రాస్

నెల్లియాడలో రేడియో స్టేషన్ బిల్డింగ్ చౌకీదార్ల క్వార్టర్లు మరియు పంపుహౌస్ నిర్మాణానికి 27-8-1968 వరకు అడ్రెట్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మద్రాసు సెంట్రల్ డివిజన్, సిపిడబ్ల్యుడి నెం. 12. హడ్సన్‌రోడ్ మద్రాసు-6. వారు టెండర్లు కోరుచున్నారు. అంచనా ఖరీదు రు. 28,252/- టెండర్ ఫారం ఖరీదు రు. 5/- ఇతర వివరములకు 17-8-68 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

DA-XI (825)/68.

రేపు సా॥ 3-30 కు
గొప్ప విడుదల
రాజేశ్వర్-సికింద్రాబాద్
ప్రసాద్ ప్రొడక్షన్స్:
ససురాల్

తా॥ రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, సుభాషిణి, లలితాపవార్.
దర్శకత్వం : టి. ప్రకాశరావు
సంగీతం : శంకర్-జైకిషన్

వినాయక చవితికి
రేపే సా॥ 3-30 గం॥కు విడుదల
ఉన్నతమైన మానవత్వముకు బోధి ప్రముఖ వ్యక్తి గాథ
పండిట్ ఇంద్రా సమర్పించు:
"నానిబాయ్-కో-మైరో"
(సర్బిభగత్) (హిందీ - రాజస్థానీ)

पं. इन्द्र प्रस्तुत करते है कमल कला केन्द्र द्वारा
नानी बाई को मायरो
कमल दाधीच (यशे नरसी भगत) शिवराम
पं. इन्द्र
తా: అనితాగుహ, మనోహర్ దేశాయ్, సాహుమోదక్, బి. ఎం. వ్యాస్, రత్న, సరిత, ఆగ.
దర్శకత్వం : కమల్ దాధిచ్ సంగీతం : శివరాం
కృష్ణా - హైద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల

నేడు మాత్రమే
ఆటలు : 3-00. 6-15, 9-30
శ్రీ ప్రొడక్షన్స్: శాంతినివాసం
తా॥ నాగేశ్వరరావు, కాంతారావు, రమణారెడ్డి, దేవిక, రాజసులోచన.
ప్రభాత్ - హైద్రాబాద్

రేపు ఉ॥ 11-30 కు గొప్ప ప్రారంభం

శతదినోత్సవాలు
(ఈస్ట్‌మన్ కలర్ సాంఘికములో)
దర్శకత్వం బి. విఠలాచార్య
సంగీతం: ఘంటసాల.
తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య, వంగర, ఇ. వి. సరోజ, రత్న, మీనాకుమారి, మంజులాదేవి.
ప్రభాత్ - హైద్రాబాద్ అజంతా - సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది 4 ఆటలు: ఉ॥ 11-30, 3-15, 6-00, 9-30.
అడ్వాన్సు బుకింగ్ ఆటల సమయములలో
అజంతాలో ప్రవేశరుసుముల మార్పు గమనించండి :- 3/- 2/50 2/10 1/60 1/10 0/90.
శ్రీలకు..... 0/60 1/10

శశిమహల్ రాయ్‌చూర్ | రమేష్ నిజామాబాద్ | మార్కండేయ వరంగల్

రేపు మ॥ 12-30కు
గొప్ప విడుదల
మీ టి న చ్చి న
అద్భుత సన్నివేశాలతో,
మనోహర సంగీతంతో
నిండిన అపరాధ పరిశోధక
చిత్రం.

ఆర్. ఆర్. ఫిలిమ్స్:
అగ్నిపరీక్ష
దర్శకత్వం:
రవీంద్ర దేవ్.
సంగీతం:
రవి.
తారాగణం:
* అజిత్,
* నరసింహరాజు,
* నాగేశ్వర్.
ప్యాలెస్
హైద్రాబాద్
మనోహర్
సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.